కర్నూలు | నంద్యాల
వార్త
1 జనవరి 2026 గురువారం పేజీలు 4

మార్పును ఆహ్వానిద్దాం.. 2026 కొత్తగా..ఆలోచిద్దాం

- న్యూ ఇయర్ వేడుకల్లో యువత.. విందు, వినోదాల కోసమే ఏర్పాట్లు..

"కొత్త సంవత్సరాన్ని సరికొత్తగా మార్చుకోవడం ప్రతి ఒక్కరి చేతుల్లోనే ఉంది. మంచి అలవాట్లతో జీవితాన్ని తీర్చి దిద్దుకుంటే విజయం తప్పక వరిస్తుంది. క్రమశిక్షణ అలవర్చుకుని రోజువారి దినచర్య ప్రారంభిస్తే ప్రతి క్షణం ఆనందదాయకమే..నూతన సంవత్సరం 2026 ఆరంభం నేపథ్యంలో "కొత్తగా ఆలోచిద్దాం"..

కోసిగి, డిసెంబరు 31, ప్రభాతవార్త : నూతన సంవత్సర వేడుకలకు ప్రజలు సిద్ధమయ్యారు..పాత సంవత్సరానికి వీడ్కోలు పలుకుతూ నూతన ఏడాదిని ఘనంగా స్వాగతించేలా విందులు, వినోద కార్యక్రమాలకు పెద్ద ఎత్తున ఏర్పాట్లు చేసుకున్నారు..మిత్రులు, కుటుంబ సభ్యులతో కలసి కేక్ కటింగులతో పాటు మిఠాయిలు పంచుకోనున్నారు. ఇప్పటికే మార్కెట్‌లో బేకరీలు, స్వీట్ షాపులు సందడిగా మారాయి..వేడుకల్లో మద్యం, మాంసాహారానికి అధిక ప్రాధాన్యం ఇవ్వడంతో భారీ ఎత్తున డబ్బు ఖర్చు చేస్తున్నారు. అయితే వేడుకలు ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని, వినోదం విషాదంగా మారకుండా సంతోషంగా నిర్వహించుకోవాలని ఎస్పీ కోరారు..

కాల గమనంలో మరో ఏడాది కలిసిపోయింది: జనవరి-1 నుంచి కొత్త సంవత్సరానికి అంకురార్పణ జరిగింది.. ఇక నూనత సంవత్సరాన్ని అందంగా తీర్చి దిద్దుకోవడం మన చేతుల్లోనే ఉంది. ప్రణాళిక బద్ధంగా వ్యవహరించడం.. కార్యసిద్ధి కోసం అహర్నిశలు పాటు పడటం, ఓటమి ఎదురైనా నిరాశ, నిష్పృహలకు గురికాకుండా మరింత పట్టుదలతో ముందుకు సాగడమే విజయానికి నాంది అవుతుంది. కొత్త సంవత్సరంలో పాత అలవాట్లను విడినాడి, కొత్త లక్ష్యాలను నిర్దేశించుకోవాలి. అందుకు తగ్గట్టుగా కార్యాచరణ రూపొందించుకోవాలి.. మరెందుకు ఆలస్యం.. ఇప్పటి నుంచే లక్ష్యం వైపు అడుగులు వేద్దాం..గమ్యం చేరే వరకు అలుపెరగకుండా పోరాడుదాం. కోటి ఆశలతో 2026కి స్వాగతం పలుకుతున్న జిల్లా ప్రజలకు ఏడాదంతా మంచి జరగాలని ఆశిస్తూ..విష్ యూ హ్యాపీ న్యూ ఇయర్..

కొత్తగా ఆలోచించాలి: వేగంతో వెళ్తున్న ప్రపంచాన్ని జ్ఞానంతో అందుకునే ప్రయత్నం చేయాలి..ఎప్పటికప్పుడు అప్‌డేట్ అవుతుండాలి. సమయం దొరికిన ప్రతిసారి ఓ కొత్త పుస్తకాన్ని చదివి కొత్త విషయాలు నేర్చుకోవాలి. కొత్త స్నేహితులను చేసుకోవాలి. చెట్లు పెంచడం, పరిశుభ్రంగా ఉంచడం తదితర స్వచ్ఛంద కార్యక్రమాలు చేపట్టాలి. ఇలా ఎన్నో కొత్త అలవాట్లు నేర్చుకునేందుకు ఈ కొత్త సంవత్సరాన్ని వేదికగా చేసుకుందాం..సో బెస్ట్ ఆఫ్ లక్..

కొత్తసంవత్సరానికి ముందస్తు కానుకగా..
ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు

- నంద్యాల జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా

నంద్యాల, డిసెంబరు 31, ప్రభాతవార్త ప్రతినిధిః కొత్తసంవత్సరానికి ముందస్తు కానుకగా ప్రభుత్వ అదేశాల మేరకు ఒకరోజు ముందుగానే ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు పంపిణి చేయడం జరిగిందని జిల్లా కలెక్టర్ జి రాజకుమారి అన్నారు. బుధవారం నంద్యాల పట్టణం గోపాల్ నగర్‌లో జిల్లా కలెక్టర్ స్వయంగా పాల్గొని ఎన్టీఆర్ భరోసా పథకం కింద మంజూరయిన పెన్షన్లు లబ్దిదారులకు అందజేశారు. ఈసందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో మొత్తం 2 లక్షల 16 వేల మంది పెన్షన్‌దారులకు రూ.92 కోట్ల మేర ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల మొత్తాన్ని విజయవంతంగా పంపిణి చేయడం జరిగిందన్నారు. పేదలు, వృద్ధులు, దివ్యాంగులు, వితంతువులు ఆర్థికభద్రతతో జీవించేందుకు పెన్షన్ పథకం ఎంతగానో దోహదపడుతుందన్నారు. పీ-4 (ప్రభుత్వ ప్రైవేట్ ప్రజల భాగస్వామ్యం) కార్యక్రమంలో భాగంగా గోపాల్‌నగర్‌కు చెందిన మూరబోయిన రామతులశమ్మను దత్తత తీసుకొని వారి సంక్షేమం బాగోగులు పర్యవేక్షిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ తెలిపారు. జిల్లాలో ఉన్నతస్థాయి ప్రజలు కూడ ముందుకు వచ్చి బంగారు కుటుంబాలకు చేయూత నిచ్చి వారి జీవన ప్రమాణాలు మెరుగుపరిచేందుకు సహకరించాలని కలెక్టర్ పిలుపునిచ్చారు. నూతన సంవత్సరాన్ని పురష్కరించుకొని జిల్లాలోని ప్రజలందరు ఆనందంగా ఆరోగ్యంగా జీవించాలని అకాంక్షిస్తు జిల్లా ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం గోపాల్‌నగర్‌కు చెందిన మూరబోయిన రామతులశమ్మకు ఎన్టీఆర్ భరోసా పెన్షన్ అందజేసి నూతన సంవత్సరం సందర్భంగా పండ్లు, మిఠాయిల కిట్ మరియు మంచాన్ని జిల్లా కలెక్టర్ అందజేశారు. ఈకార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ శేషన్నతో పాటు సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

2.37 లక్షల మందికి.. పెన్షన్ల పంపిణీ

: లబ్ధిదారుల ఇంటి వద్దనే పెన్షన్లు అందజేసిన జిల్లా కలెక్టర్

కర్నూలు, డిసెంబర్ 31, ప్రభాతవార్త : ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పథకం కింద జిల్లాలో డిసెంబర్ నెలకు గాను అర్హులైన 2,37,235 మంది లబ్ధిదారులకు రూ.104.23 కోట్లను పంపిణీ చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి తెలిపారు. నూతన సంవత్సరాన్ని పురస్కరించుకుని జనవరి 1వ తేదీకి బదులుగా ఒక రోజు ముందుగానే పెన్షన్లను పంపిణీ చేస్తున్నట్లు పేర్కొన్నారు. బుధవారం కల్లూరు మండలం ఏ.గోకులపాడు గ్రామంలో ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల పంపిణీ కార్యక్రమంలో భాగంగా జిల్లా కలెక్టర్ స్వయంగా లబ్దిదారుల ఇళ్లకు వెళ్లి పెన్షన్లు అందజేశారు. ఈ సందర్భంగా అల్లా బీ, పెద్ద శబాసిం

సాహెన్, తిరుపాలు వారికి వృద్ధాప్య పెన్షన్లు, మహమ్మద్ రెహం, కైరున్ బీకి వికలాంగుల పెన్షన్లు, కలాంకు అన్నాభయ హస్తం పెన్షన్, శ్రీనివాసులకు కిడ్నీ వ్యాధిగ్రస్తుల పెన్షన్, వెంకటేష్‌కు పూర్తి స్థాయి వైకల్య పెన్షన్ అందజేశారు. పెన్షన్ల పంపిణీ సందర్భంగా కలెక్టర్ లబ్ధిదారుల యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. ప్రతి నెలా సమయానికి ఇంటి వద్దకే పెన్షన్లు అందుతున్నాయా అని విచారించగా, లబ్ధిదారులు సంతృప్తి వ్యక్తం చేస్తూ ప్రభుత్వం అందిస్తున్న సేవలకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కర్నూలు ఆర్డీఓ సందీప్ కుమార్, డీఆర్డీఏ పీడీ రమణారెడ్డి, కల్లూరు తహసీల్దార్ ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

నంద్యాలకు కాదు ఏకంగా.. బనగానపల్లెనే డివిజన్ చేశా..!

నంద్యాల, డిశంబరు 31,ప్రభాతవార్తప్రతినిధి

పునరువిభజనలో బాగంగా అలాగే నూతన జిల్లా ఏర్పాటులో బాగంగా డోన్ డివిజన్ డివిజన్‌లో ఉన్న నియోజక వర్గంలోని మండలాలను నంద్యాలకు మార్చాలని ప్రజల కోరగా తాను ఏకంగా బనగానపల్లెనే డివిజన్‌గా మార్చానని రాష్ట్ర రోడ్డు భవనాలు, పెట్టుబడులు, మౌళిక వసతుల శాఖ మంత్రి బిసి జనార్దనరెడ్డి అన్నారు. బుదవారముయ ద్వారా ప్రభాతవార్త ప్రతినిదితో పోన్ మాట్లాడుతూ.. ఎన్నికల సమయంలో తన నియోజక వర్గం ప్రజలు డోన్ పరిదిలోకి వెల్లిన రెవెన్యు విద్య ఇతర శాఖలను నంద్యాలకు మార్చాలని కోరడము జరిగింది. అందుకు తాను మీ కోర్కె తీరుస్తానని మాట ఇచ్చారు. అయితే మన ముఖ్యమంత్రి నారాచంద్రబాబునాయుడు, మంత్రిలోకేష్‌లు తాను అడుగగా ఏకంగా తనకు నూతన సంవత్సర కానుకగా బనగానపల్లెను రెవెన్యు డివిజన్‌గామార్చి ఇచ్చారన్నారు. అందుకు వారికి నా నియోక వర్గ ప్రజల తరుపున ప్రత్యేక శతకోటి దన్యవాదులు చెబుతున్నానిచెప్పారుదీనికి తోడు నూతన సంవత్సరములోకి అడుగు పెడుతున్న వేళ డివిజన్ కేంద్రము కార్యకలాపాలు ప్రారంబించడము కూడా వారికి మరో మారు కృతజ్ఞతుల చెబుతున్నానని చెప్పారు. నియోజక వర్గంలో ఉన్న కోవెలకుంట్ల, సంజాలమాల, కొలిమిగుండ్ల,అవుకు మొత్తం 5మండలాలకే డివిజన్ కేంద్రములు ప్రకటించడము మనము చేసుకున్న పుణ్యమన్నారు. ఇలాంటి ముఖ్యమంత్రి మనకు ఉన్నందుకు మనము ఎంతో గర్వపడాలని చెప్పారు. ఇక తన నియోజక వర్గంలో ఉన్న ప్రజలు కష్టపడగాల్సిన అవసరము లేదని దీనితో ఉద్యోగ, ఉపాది కూడా పెరుగుతుందని చెప్పారు. అలాగే బైపాస్ రోడ్డు ,హైవే లైనులు మంజూరు కావడముతో కూడా సంతోషించదగ్గవిషయమన్నారు.

మూడు సంవత్సరాలు ఓపిక పట్టండి

: రైతులకు న్యాయం జరుగుతుంది
: మాజీ మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డి

డోన్ రూరల్ డిసెంబర్ 31 ప్రభాతవార్త : రాష్ట్రంలోని రైతులు కేవలం మూడు సంవత్సరాలు మాత్రమే ఓపిక పట్టండి వైయస్సార్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే ప్రతి రైతుకు న్యాయం జరుగుతుందని రాష్ట్ర మాజీ మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డి అన్నారు బుధవారం డోన్ వైసీపీ కార్యాలయం నందు ప్యాపిలి మండలం అరటి తోట రైతులు మాజీ మంత్రిని కలిసి ఆవేదన వెల్లబుచ్చారు స్పందించిన మాజీ మంత్రి మాట్లాడుతూ వ్యవసాయం గురించి సీఎం చంద్రబాబు నాయుడు కన్నా మరియు వ్యవసాయ శాఖ మంత్రి కి ఉండాలి కానీ వారికి రైతులు పట్ల చిన్నచూపు చూస్తున్నారు ఏదేమైనా రైతులకు అండగా ఉంటామని రైతుల తరపున పోరాటం చేస్తామని రైతులకు సూచించారు ప్రతి పంటకు గిట్టుబాటు ధర కల్పించి రైతులకు న్యాయం చేయాల్సింది పోయి రోడ్డున రైతులను తిప్పుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు మరి కొద్ది రోజుల్లో కంది పంట కూడా వస్తోంది వాటి పైన కూడా ప్రభుత్వం ఎలా స్పందిస్తుందో చూడాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో ప్యాపిలి మండలం రైతులు వైసీపీ నాయకులు డోన్ మండలం వైసిపి నాయకులు పాల్గొన్నారు



క్రమశిక్షణతో.. మెలిగాలి

: సాంకేతిక నైపుణ్యాలు పెంపొందించుకోవాలి
: ట్రైనీ కానిస్టేబుళ్లకు జిల్లా ఎస్పీ దిశానిర్దేశం

కర్నూలు, డిసెంబర్ 31, ప్రభాతవార్త : రాష్ట్రంలోని వివిధ జిల్లాల నుంచి ఎంపికై శిక్షణ నిమిత్తం కర్నూలు జిల్లా పోలీసు శిక్షణ కేంద్రానికి వచ్చిన 205 మంది ఏపీఎస్పీ ట్రైనీ పోలీస్ కానిస్టేబుళ్లకు జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ దిశానిర్దేశం చేశారు. బుధవారం డిటిసీలో నిర్వహించిన కార్యక్రమంలో ఆయన పాల్గొని ట్రైనీలను ఉద్దేశించి మాట్లా డారు. శిక్షణ సమయంలో క్రమశిక్షణతో మెలగాలని, మారుతున్న నేర పరిస్థితులకు అనుగుణంగా సాంకేతిక వృత్తి నైపుణ్యాలను పెంపొందించుకోవాలని సూచించారు. చట్టాలపై పూర్తి అవగాహన కలిగి ఉండటం అత్యంత అవసరమని పేర్కొన్నారు. శాంతి భద్రతలు కాపాడి నప్పుడే రాష్ట్ర అభివృద్ధి సాధ్యమవుతుందని ముఖ్య మంత్రి సూచించినట్లు పేర్కొన్నారు. మారుతున్న నేరాల స్వభావానికి అనుగుణంగా శిక్షణ విధానాల్లో మార్పులు చేసినట్లు పేర్కొంటూ, వాటిని పూర్తిగా సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా కర్నూలు అమిలియా హాస్పిటల్ ఆధ్వర్యంలో ట్రైనీ కానిస్టేబుళ్లకు ఉచిత వైద్య శిబిరం నిర్వహించి, ముందుజాగ్రత్త చర్యలుగా టిటి ఇంజెక్షన్లు వేశారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ (అడ్మిన్) / డిటిసి ప్రిన్సిపాల్ హుస్సేన్ పీరా, కర్నూలు డీఎస్పీ బాబు ప్రసాద్, డిటిసి డీఎస్పీ / వైస్ ప్రిన్సిపాల్ దుర్గ ప్రసాద్, పోలీస్ వెల్ఫేర్ హాస్పిటల్ డాక్టర్ స్రవంతి, సీఐలు, ఆర్ఐలు, ఎస్ఐలు, ఆర్ఎస్ఐలు, ఇతర పోలీసు సిబ్బంది మరియు అమిలియా హాస్పిటల్ వైద్య బృందం పాల్గొన్నారు.

ప్రశ్నించే గొంతులను అణచివేస్తున్న కూటమి ప్రభుత్వం

: విశాఖపట్నం ఏఐఎస్ఎఫ్ నాయకులపై రాష్ట్ర ప్రభుత్వం పెట్టిన రౌడీషీట్‌ను వెంటనే ఎత్తివేయాలి

కర్నూలు, డిసెంబర్ 31, ప్రభాతవార్త ప్రతినిధి : విద్యార్థి, నిరుద్యోగ సమస్యలపై పోరాడుతున్నటువంటి అఖిల భారత విద్యార్థి సమాఖ్య,(ఎ ఐ ఎస్ ఎఫ్) మరియు అఖిల భారత యువజన సమాఖ్య (ఎ ఐ వై ఎఫ్) నాయకులపై రాష్ట్ర ప్రభుత్వం రౌడీ షీట్ ను ఓపెన్ చేయడం దుర్మార్గమని ఏఐఎస్ఎఫ్ ఏఐవైఎఫ్ విలేకరుల సమావేశంలో పేర్కొన్నారు బుధవారం నాడు సి ఆర్ భవన్ లో జరిగిన విలేకర్ల ఎఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి కె శ్రీనివాసులు ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు డి సోమన్న మాట్లాడుతూ విద్యార్థులకు యువతకు ఎన్నికల్లో ఇచ్చిన హామీలు అమలు చేయాలని రాష్ట్ర ప్రభుత్వం పైన పోరాటాలు నిర్వహిస్తున్నటువంటి ఏఐఎస్ఎఫ్ ఏఐవైఎఫ్ నాయకులపైన ఉద్యమాలకు సంబంధించిన పాత కేసులు తోడి నేడు విశాఖపట్నంలో ఐదు మంది విద్యార్థి యువజన నాయకుల పైన రౌడీషీట్ ఓపెన్ చేయడానికి సిగ్గుచేటని ఈ ఆలోచనలో తక్షణమే విరమించుకోవాలని వారు డిమాండ్ చేశారు విద్యార్థి యువజన నాయకత్వం రెండు సంవత్సరాల క్రితం వైసీపీ ప్రభుత్వం బైజు సంస్థతో చేసుకున్న ఒప్పందాన్ని రద్దు చేయాలని ఆందోళన చేసిన నాయకుల పైన అప్పటి ప్రభుత్వం కేసు పెట్టడం జరిగింది, నేడు రెండు సంవత్సరాల తర్వాత పాత కేసులు అన్నీ తోడి విద్యార్థి యువజన నాయకుల పైన విశాఖపట్నంలో రౌడీషీట్ ఓపెన్ చేశారని మండిపడ్డారు. మన ప్రభుత్వం అధికారంలోకి వస్తే పాత కేసులు తొలగిస్తామని అనేక సభలలో సమావేశాలలో ముఖ్య మంత్రి చంద్రబాబు నాయుడు తన కుమారుడు నారా లోకేష్ ఎన్నికల సమయంలో విద్యార్థులకు యువజనలకు ఉపాధ్యాయులకు కార్మికులకు ఉద్యమాలు చేస్తున్నటువంటి అనేక సంఘాలకు హామీలు ఇచ్చారు. నేడు అధికారంలోకి వచ్చిన తర్వాత రాష్ట్ర ప్రభుత్వాన్ని ఎవరైతే తమ సమస్యలు పరిష్కరించాలని ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తున్న వాళ్లను అణిచివేయాలని ప్రభుత్వాన్ని ప్రశ్నించేటువంటి వారు ఈ రాష్ట్రంలో ఎవరూ ఉండకూడదనేటువంటి ఉద్దేశ్యంతో రాష్ట్రంలో రెడ్ బుక్ రాజ్యాంగాన్ని ఒక హిట్లర్ పరిపాలనను తలపిస్తూ రౌడీ షీట్లు, పీడీ యాక్ట్ ఓపెన్ చేసి ఉద్యమాలను అణిచివేయాలని ఈ రాష్ట్ర ప్రభుత్వం చూస్తుందని మండిపడ్డారు, విద్యార్థి సంఘాల నాయకులు మర్డర్లో, మానభంగాలో రేప్ లు చేయలేదని విద్యారంగంలో ఉన్నటువంటి సమస్యలు పరిష్కరించాలని ఉద్యమాలు చేస్తున్నటువంటి నాయకుల పైన మీ ప్రభుత్వం రౌడీషీట్ ఓపెన్ చేయడం సమంజసం కాదని పేర్కొన్నారు. తమ హక్కులపై ప్రశ్నిస్తున్న విశాఖపట్నం ఏఐఎస్ఎఫ్ ఏఐవైఎఫ్ నాయకులపైన పెట్టిన రౌడీషీట్ ను వెంటనే ఎత్తివేయాలని డిమాండ్ చేశారు లేని పక్షంలో రాష్ట్రవ్యాప్తంగా పెద్ద పోరాటాలు నిర్వహిస్తామని ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ నగర కార్యదర్శి బీసన్న ఏఐఎస్ఎఫ్ నగర కార్యదర్శి అశోక్ ఏఐఎస్ఎఫ్ కోశాధికారి వీరేష్ ఏఐవైఎఫ్ నాయకులు చంటి ఏఐఎస్ఎఫ్ నాయకులు గోవిందరాజు విక్రమ్ పాల్గొన్నారు.

సి.ఎం. చంద్రబాబు పాలన అద్భుతం

తుగ్గలి,డిసెంబరు 31,ప్రభాతవార్త: దేశ ప్రధాని నరేంద్రమోడీ సహకారంతో రాష్ట్రంలో సి.ఎం.చంద్రబాబు నాయుడు పాలన అద్భుతమని టిడిపి రాష్ట్ర కార్యదర్శి తిమ్మయ్య చౌదరి, తెలుగు యువత మండల అధ క్షుడు సత్యప్రకాష్, పగడిరాయి డీలర్ సుంకన్న అన్నారు, బుధవారం మండల పరిధిలోని గిరిగేట్ల, పగడిరాయి గ్రామాలలో ఎన్టీఆర్ సామాజిక పెన్షన్ల పంపిణి కార్యక్రమాన్ని నిర్వహించారు. వారు మాట్లాడుతు చంద్రబాబునాయుడు నాయకత్వంలో రాష్ట్రం మరింత అభివృద్ధి పథంలో దూసుకెళుతుందని, అలాగే పత్తికొండ నియోజకవర్గంలో ఎమ్మేల్యే కేఈ నేతృత్వంలో గ్రామాలు అభివృద్ధి పథంలో పయనిస్తున్నాయన్నారు,.ఎన్నికలలో ఇచ్చిన హామీలను నెరవేర్చిన ఘనత కూటమి ప్రభుత్వానికే దక్కుతుందన్నారు. బోలా మల్లికార్జున, బలరాముడు, రంగస్వామి, రవి, మదీష్, బోల రంగస్వామి, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

ఆదోని జిల్లా ప్రకటించాలని వంటవార్పుతో నిరసన

ఆలూరు,డిసెంబరు 31,ప్రభాతవార్త: ఆదోని జిల్లాగా ప్రకటించాలని కోరుతు జేఏసీ ఆధ్వర్యంలో బుధవారం ఆలూరు--బళ్ళారి రహాదారిపై వంటవార్పు నిర్వహించారు. ఆదోని జిల్లా సాధన కోసం చేపట్టిన రిలే నిరాహార దీక్షలు 20వ రోజుకు చేరుకున్నాయి. వైసిపి రాష్ట్ర మహిళా కార్యదర్శి శశికళ కృష్ణమోహన్ పాల్గొని మద్దతు తెలిపారు. ఈ సంధర్భంగా మాట్లాడుతు కూటమి ప్రభుత్వం ఆదోని ప్రాంత ప్రజల ఆకాంక్షను పట్టించుకోవడం లేదన్నారు. ప్రాధాన్యత లేని నియోజకవర్గాలను జిల్లాలుగా చేసి ఆదోని ప్రాంతంలో ఉన్న ఐదు నియోజకవర్గాలను కలిపి జిల్లా చేయాలని ప్రజలు రోడ్డెక్కి నిరసన తెలుపుతున్న పట్టించుకోవడంలేదని, కూటమి ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే వెంటనే ఆదోని జిల్లాగా ప్రకటించాలని, లేనిపక్షంలో జేఏసీ చేస్తున్న దీక్షలకు మద్దతు కొనసాగిస్తామని తెలిపారు. దీక్షలో మాల మహానాడు నాయకులు హాలహార్వి సర్పంచ్ మల్లికార్జున, ఈరన్న, వన్నూరప్ప, వెంకటేష్,నాగరాజు, శ్రీనువాసులు, లక్ష్మన్న, లక్ష్మినారాయణ, సత్య కూర్చున్నారు. జేఏసీ నాయకులు అశోకానందరెడ్డి, కత్తి రామాంజనేయులు, భూపేష్ పాల్గొన్నారు.

336 ఆర్జీల స్వీకరణ

పత్తికొండ,డిసెంబరు 31,ప్రభాతవార్త: జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు తహాసిల్దార్ హుస్సేన్ ప్రత్యేక క్యాంపు నిర్వహించగా మండల పరిధిలో 336 ఆర్జీలు వచ్చినట్లు తహాసిల్దార్ తెలిపారు. అన్ని గ్రామాలలో ల్యాండ్ 276చ వెబ్ ల్యాండ్ 22చ ఏ యాక్ట్ ల్యాండ్ 43 మొత్తం 336 గుర్తించినట్లు కలెక్టర్ ఆఫీస్‌కు నివేదిక పంపడం జరిగిందన్నారు. ఈ భూముల సమస్యలను పరిష్కరించే దిశకు కలెక్టర్ తీసుకున్న నిర్ణయాలు ప్రతి ఉద్యోగి భాగస్వాములు కావాలన్నారు.

నేడు పార్టీ కార్యాలయంలో ఎమ్మేల్యే కేఈ

పత్తికొండ, డిసెంబరు 31, ప్రభాతవార్త: నూతన సంవత్సరం పురస్కారించుకొని పత్తికొండ నియోజకవర్గం ఎమ్మేల్యే కేఈ శ్యామ్‌కుమార్ గురువారం పార్టీ కార్యాలయంలో ఉదయం 9 గంటల నుండి అందుబాటులో ఉంటారని తెలిపారు. నియోజకవర్గం నాయకులు, కార్యకర్తలు, ప్రజలు తన కోసం పూల దండలు, బోకేలు తేవద్దని, నిఉపేద విద్యార్థుల కోసం చిన్నారులకు ఉపయోగపడే నోట్ పుస్తకాలు, పెన్నులు, స్కూల్ బ్యాగులు వంటి వారికి ఉపయోగపడే వస్తువులు తీసుకొని వస్తే చాల సంతోషమని ఎమ్మేల్యే తెలిపారు.

బసిరెడ్డి డిగ్రీ కళాశాలలో స్టూడెంట్ ఫుడ్ ఫెస్టివల్

నందికొట్కూరు, డిసెంబరు 31, ప్రభాతవార్త : పట్టణంలోని బసిరెడ్డి మెమోరియల్ డిగ్రీ కళాశాలలో స్టూడెంట్ ఫెస్టివల్ ను ఘనంగా నిర్వహించారు. బుదవారం కళాశాల ఆవరణంలో జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిలుగా పాల్గొన్న చైర్మన్ శ్రీధర్‌రెడ్డి, కరస్పాండడెంట్ వి.ఎన్.సత్య నారాయణ, డైరెక్టర్లు డా.శ్రీనివాసరెడ్డి, రమేష్, శ్రీకాంత్ రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. వైవిధ్యమైన వంటకాలను విద్యార్థులు తమదైన శైలిలో ప్రత్యేకమైన రుచులతో స్టాల్స్‌ను ఏర్పాటు చేశారు. ఇందులో పలువురు పాల్గొని వంటలను రుచి చూశారు. చైర్మన్ మాట్లాడుతు విద్యార్థులలో దాగి ఉన్న సృజనాత్మకతను, వంట నైపుణ్యాలను వెలికతీసే ఉద్దేశ్యంతో కళాశాలలో స్టూడెంట్ ఫుడ్ ఫెస్టివల్(వంటల ప్రదర్శన) నిర్వహించామని, విద్యార్థులు చదవుతో పాటు ఇలాంటి కార్యక్రమాలతో వారిలో ఆత్మవిశ్వాసాన్ని, ఐక్యతను పెంపొందిస్తాయన్నారు. విద్యార్థులు తమ నైపుణ్యతను చాటుకున్నారని, ప్రజల నుండి విద్యార్థుల నుండి విశేష స్పందన లభించిందని ఆయన తెలిపారు.శ్లోకా స్కూల్ ప్రిన్సిపాల్ కవిత, కరస్పాండెంట్ శ్రీదేవి, కళాశాల ప్రిన్సిపాల్ జి.ఎం.మన్సూర్ అహ్మద్, అధ్యాపక బృందం, వివిధ పాఠశాలల నుండి విద్యార్థులతో పాటు పూర్వపు విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

జాతీయ స్థాయి కరాటేలో లిటిల్ ఏంజల్స్ విద్యార్థుల ప్రభంజనం

వెలుగోడు,డిసెంబరు 31,ప్రభాతవార్త: ఈ నెల 25 నుండి26 వరకు చంఢీగడ్ రాష్ట్ర మొహాలిలో కరాటేడు ఇండోరు వ్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన జాతతీయస్థాయి 11వ షాహీద్ ఉద్దం సింగ్ మెమోరియల్ కరాటే ఛాంపియన్ షిప్ 2025లో వెలుగోడు లోని లిటిల్ ఏంజల్స్ ఇంగ్లీష్ మీడియం ఉన్నత పాఠశాల విద్యార్థులు అత్యంత ప్రతిభ కనపరిచి గోల్డ్, సిల్వర్ పథకాలతో ప్రభంజనం సృష్టించారు. 9వ తరగతి వై.నాగజస్వంత్‌రెడ్డి గోల్డ్ మెడల్, అదే పాఠశాల విద్యార్థి ఎస్.తేజస్‌గౌడ్, ఇర్ఫాన్ సిల్వర్ మెడల్,చరణ్ కాంస్య పథకం సాధించారు. వీరిని బుధవారం లిటిల్ ఏంజల్స్ పాఠశాల కరస్పాండెంట్ డాక్టర్.ఎంఎఫ్ ఇమ్మానియేల్, హెచ్ఎం అప్పియ ప్రశాంత, సీఈవో జోసఫ్ రి.ర్డ్ సన్, ఏవో అనిల్ క్రిస్టఫర్ ఆధ్వర్యంలో శ్రీశైలం నియోజకవర్గం ఎమ్మేల్యే బుడ్డా రాజశేఖర్‌రెడ్డి చేతుల మాదుగా ఘనంగా సన్మానించారు. విజేతలుగా నిలిచిన చిన్నారులను ఎమ్మేల్యే అభినంధించారు. నాయకులు అన్నారపు శశిరెడ్డి, క్రీడాకారుల తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

నాటుసారాపై ఉక్కుపాదం మోపుతాం

మద్దికెర, డిసెంబరు 31, ప్రభాతవార్త; నాటుసారాపై ఉక్కుపాదం మోపుతామని ఎస్ఐ హరిత అన్నారు. మండలకేంద్రమైన మద్దికెరలోని బి.ఎన్.పేట గ్రామానికి వెళ్లే రహదారిలో హంద్రీనీవా కాలువ పక్కన గత కొన్ని రోజులుగా నాటుసారా తయారు చేస్తున్నారన్న సమాచారంమేరకు బుధవారం ఎస్ఐ హరిత ఆకస్మికంగా దాడులు నిర్వహించారు. ఈ దాడుల్లో 250 లీటర్ల తయారీకి ఉంచిన నాటుసారాను ధ్వంసం చేసి, 70 లీటర్ల నాటుసారాయిని స్వాధీనం చేసుకున్నట్లు ఎస్ఐ తెలిపారు. నాటుసారా తయారీకి పాల్పడిన దుర్గన్న, రంగస్వామిలపై కేసు నమోదు చేసి రిమాండ్‌కు తరలించామని ఎస్ఐ చెప్పారు. ఎవరైనా నాటుసారా తయారు చేసినా, అమ్మినా అలాంటి వారిపై కేసులు నమోదు చేసి జైలుకు తరలిస్తామని హెచ్చరించారు. నాటుసారాపై ఉక్కుపాదం మోపుతామన్నారు.

ప్రభుత్వం తోనే అభివృద్ధి సాధ్యం

ఆలూరు,డిసెంబరు 31,ప్రభాతవార్త: రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం తోనే అభివృద్ధి సాధ్యమని ఇచ్చిన హామీలన్ని నెరవేర్చిన ఘనత రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకే సాధ్యమవుతుందని ఆలూరు నియోజకవర్గం ఎమ్మేల్యే వైకుంఠం జ్యోతి తెలిపారు. బుధవారం మండల కేంద్రమైన హొళగుందలో ఎన్టీఆర్ భరోసా సామాజిక పెన్షన్ల పంపిణి కార్యక్రమంలో ఆమె పాల్గొని నగదును అందజేశారు. అనంతరం ఆమె ఆలూరులో జరిగిన విలేకర్ల సమావేశంలో మాట్లాడుతు నియోజకవర్గం ఇన్‌చార్జ్ భాధ్యతలు చేపట్టాక మూడు నెలలలో తెచ్చిన నిధుల వివరాలు తెలిపారు. సీసీ రోడ్లు, బళ్ళారి కర్నూలు జాతీయ రహదారి మరమ్మత్తులు, మండల కేంద్రాల నుండి గ్రామాలకు లింక్ రోడ్లు ఏర్పాటుకు నిధులు మంజూరు చేయించడం జరిగిందన్నారు. టిడిపి నాయకులు విజయ బాస్కర్, రాజశేఖర్ గౌడ్, శీనప్ప పాల్గొన్నారు.

పత్తికొండ జూనియర్ సివిల్ కోర్టు ఏజీపి గా లాల్‌బాష

తుగ్గలి,డిసెంబరు 31,ప్రభాతవార్త: మండల పరిధిలోని పగిడిరాయి గ్రామానికి చెందిన అడ్వకెట్ దూదేకుల బాల్‌బాష బుధవారం పత్తికొండ జూనియర్ సివిల్ జడ్జి కోర్టు నందు అసిస్టెంట్ గవర్నమెంట్ ప్లీడర్(ఏజిపి) గా భాధ్యతలు చేట్టారు. ఈ సంధర్భంగా ఆయన మాట్లాడుతు ప్రభుత్వం తరవున తాను వివిధ కేసులును జడ్జి దృష్టికి తీసుకెళ్ళి ఆ సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తానని తెలిపారు. పలువురు న్యాయవాదులు ఆయన అభినంధనలు తెలిపారు.

సనాతన ధర్మాన్ని కాపాడుకోవాలి

కొత్తపల్లె, డిసెంబరు 31, ప్రభాతవార్తః సనాతన ధర్మమైన హిందూ ధర్మాన్ని కాపాడుకోవాలని అధ్యాత్మిక వేత్త శశిభూషణ సిద్దాంతి కర్నూలు ఆర్ఎస్ఎస్ విభాగ్ సహసంపర్క్ ప్రముఖ్ పరుశరాముని రామకృష్ణ అన్నారు. ఆర్ఎస్ఎస్ నూతన సంవత్సరంలో అడుగుపెడుతున్న సందర్భంగా కొత్తపల్లి వెన్నెల గార్డెన్స్‌లో బుధవారం హిందూ సమ్మేళనం ఏర్పాటు చేశారు. హిందూ ధర్మం గొప్పతనాన్ని పాటించాల్సిన నియమాలు, కాపాడుకోవాల్సిన బాధ్యతపై పలు సూచనలు ఇచ్చారు.

మైనార్టీల రక్షణ కోసం ప్రత్యేక చట్టం తీసుకురావాలి

ఆళ్లగడ్డ, డిసెంబరు 31, ప్రభాతవార్తః న్యాయ వ్యవస్థలో మైనార్టీల రక్షణకు ప్రత్యేక చట్టం తీసుకురావాలని జేఏసీ కన్వీనర్ బీరువా బాషా రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలను డిమాండ్ చేశారు. బుధవారం ఆళ్లగడ్డ పట్టణంలోని నాలుగురోడ్ల కూడలిలో మైనార్టీల హక్కుల కోసం మైనార్టీలపై జరుగుతున్న దాడులకు నిరసనగా మౌనదీక్ష నిర్వహించారు. ఈసందర్భంగా బీరువాల బాషా మాట్లాడుతూ భారత్, బంగ్లాదేశ్‌లలో మైనార్టీలపై హింసను ఖండిస్తున్నామని, శాంతి సమాన హక్కుల కోసం ఐక్యంగా పోరాడతామని ప్రజా సంఘాలు, కుల సంఘాలతో కలిసి పోరాడతామన్నారు. ఈకార్యక్రమంలో మాలమహానాడు నాయకుడు నంద్యాల జిల్లా ఇంచార్జీ చంద్రశేఖర్, జిల్లా జనరల్ సెక్రెటరీ ఎర్రమల చక్రవర్తి, మండల ఉపాధ్యక్షుడు బద్రి ప్రసాద్, ఎస్‌డీపీఐ నాయకులు ఫకృద్దీన్, నూర్ బాషా, ఆళ్లగడ్డ జేఏసీ నాయకుడు బైక్ మెకానిక్ నూర్ బాషా, దస్తగిరి, ఆళ్లగడ్డ కన్వీనర్ మూల ప్రభాకర్, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

కోటపాడులో స్పౌజ్ పెన్షన్ మంజూరు

కొలిమిగుండ్ల, డిసెంబరు 31, ప్రభాతవార్తః కొలిమిగుండ్ల మండల పరిధిలోని కోటపాడు గ్రామంలో తనభర్త పెన్షన్ తీసుకుంటూ మరణించడంతో ఆయన భార్య మూరబోయిన గుర్రమ్మ అనే వితంతు మహిళకు రావాల్సిన సామాజిక భద్రత పెన్షన్ స్పౌజ్ పెన్షన్‌రూపేన బుధవారం కోటపాడు గ్రామ టీడీపీ నాయకుడు శివరామిరెడ్డి మరియు హనుమంతుగుండం సింగిల్ విండో ప్రసిడెంట్ శివరామిరెడ్డి చేతులమీదుగా మూరబోయిన గుర్రమ్మకు రూ.4 వేలు పెన్షన్ అందించడం జరిగింది. ఈకార్యక్రమంలో విఎన్ చౌదయ్య, మహిళా పోలీస్ తదితరులు పాల్గొన్నారు.

మహిళ ఆత్మహత్యకు కారణమైన భర్త, అత్త, ఆడపడుచు అరెస్ట్

గడివేములు, డిసెంబరు 31, ప్రభాతవార్త; ఎల్ల లక్ష్మి అనే మహిళను భర్త, అత్త, ఆడపడుచులు ప్రతిరోజూ వేధించడం వల్ల ఆ మహిళ, ఇద్దరు పిల్లలతో కలిసి ఎస్ఆర్‌బీసీ కాలువలో దూకి చనిపోయిన కేసులో ముగ్గురు వ్యక్తులను అరెస్టు చేసినట్లు పాణ్యం సీఐ కిరణ్‌కుమార్‌రెడ్డి బుధవారం విలేకరులకు తెలిపారు. ఈ మేరకు పట్టుకున్న నిందితులను చూపుతూ సీఐ స్థానిక పోలీస్‌స్టేషన్‌లో మీడియాకు వివరాలను వెల్లడించారు. గడివేముల-నంద్యాలకి వెళ్లే రహదారిలోని కొరటమద్ది గ్రామ క్రాస్ రోడ్డు వద్ద మృతులు బుగానిపల్లె ఎల్ల లక్ష్మి(23), బుగానిపల్లె వైష్ణవి(03), సంగీత (03)లు భర్త, అత్త, ఆడపుడు వేధింపులు తాళలేక ఎస్ఆర్‌బీసీలోకి దూకి ఆత్మహత్యకు చేసుకున్నారన్నారు. వేధింపులకు కారణమైన బుగానిపల్లె రమణయ్య, బుగానిపల్లె నాగలక్ష్మమ్మ, కొట్టం రామలక్ష్మీలను అరెస్టు చేసి రిమాండ్‌కు తరలిస్తున్నట్లు తెలిపారు. మహిళలను వేధింపులకు గురి చేసినా, వారి ఆత్మహత్యకు కారణమైన వారిని వదిలిపెట్టే ప్రసక్తే లేదని సీఐ హెచ్చరించారు. ఎస్ఐ నాగార్జునరెడ్డి, పోలీసు బృందం పై ముద్దాయిలను పట్టుకోవడం జరిగిందన్నారు.

ప్రకృతి వ్యవసాయంతోనే ఆరోగ్యం పదిలం

రుద్రవరం, డిసెంబరు 31, ప్రభాతవార్తః మండల కేంద్రం రుద్రవరంలోని రుద్రమదేవి మహిళా సమాఖ్య భవనంలో ప్రకృతి వ్యవసాయం మండలస్థాయి సమన్వయ సమావేశ కార్యక్రమాన్ని బుధవారం నిర్వహించారు. డీపీఎం శ్రీనివాసులు మాట్లాడుతూ ప్రకృతి వ్యవసాయంతో పండించిన పంటలతో ఆరోగ్యం పదిలంగా ఉంటుందని ఆయన అన్నారు. ప్రకృతి వ్యవసాయంలో విజయగాథలు, మెలకువలు, భూసారం, వాతావరణంలో మార్పులు, పంటలపై తేగుళ్ళ ప్రభావం, పురు గుల సస్యరక్షణపై సమీక్షించడం జరిగిందన్నారు. సహాయ వ్యవసాయ సంచాలకులు విజయశేఖర్ మాట్లాడుతూ కూరగాయాలు క్రిమిసంహారక మందులు వాడడం వల్ల విషపూరితంగా మారి మన ఆరోగ్యాలు నాశనమవుతున్నాయన్నారు. ప్రతిఒక్కరు తమ ఇంటివద్ద ఖాళీస్థలంలో కూరగాయాల కిచెన్ గార్డెన్‌ను ఏర్పాటు చేసుకోవాలన్నారు. రసాయనిక పురుగుమందులు తగ్గించి ప్రకృతి వ్యవసాయం వైపు మొగ్గుచూపాలన్నారు. ఎన్ఎంఎస్ఎఫ్ గ్రామాల్లో కేఏపీ గురించి సమీక్షించడం జరిగిందన్నారు. అడిషనల్ డీటిఎం సలాం, మండల వ్యవసాయ అధికారిణి సుమతి, ఏపీఎం వసంతకుమారి, గ్రామాల వ్యవసాయ సంచాలకులు, గ్రామ ఉద్యానవన సహాయకులు ఏటీఎం హరిబాబు, ఎంటీఎఫ్ఎంటి యూనిట్ ఇంచార్జీలు సిడిఎఫ్, ఐసిఆర్‌టీలు, డిఐసీఆర్పీలు, వివోఏలు, సీసీలు, రైతులు ఉన్నారు.

92 శాతం పెన్షన్ల పంపిణి

- ఎంపీడీవో భాగ్యలక్ష్మీ

రుద్రవరం, డిసెంబరు 31, ప్రభాతవార్తః మండలంలోని అన్ని గ్రామాల్లో ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పంపిణి 92 శాతం పూర్తిచేసినట్లు ఎంపీడీవో భాగ్యలక్ష్మీ బుధవారం తెలిపారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ మండలంలోని 6,118 పెన్షన్లకు గాను 5,696 పెన్షన్లు పంపిణి చేయడం జరిగిందన్నారు. అలాగే 31-12-2025న పెన్షన్ తీసుకొని వారు 2-01-2026న పెన్షన్ తీసుకోవడానికి ప్రభుత్వం అవకాశం కల్పించిందన్నారు. పెన్షన్‌దారులు ప్రతిఒక్కరు ఈవిన్నపాన్ని అర్థం చేసుకొని సద్వినియోగం చేసుకోవాలని ఆమె అన్నారు.

ఎన్టీఆర్ భరోసా పింఛన్లు పేదలకు భరోసా

- పేదల సంక్షేమానికి ప్రభుత్వం కృషి

హొళగుంద, డిసెంబరు 31, ప్రభాతవార్త; ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు పేదల సంక్షేమం కోసం కృషి చేస్తున్నారని, ఎన్టీఆర్ భరోసా పింఛన్‌లు పేదలకు భరోసా అని ఆలూరు టీడీపీ ఇన్‌చార్జి వైకుంఠం జ్యోతి పేర్కొన్నారు. బుధవారం మండలకేంద్రమైన హొళగుందలో టీడీపీ మండల కన్వీనర్ డాక్టర్ తిప్పయ్య, కో కన్వీనర్ జాకీర్, సొసైటీ చైర్మన్ విష్ణువర్ధన్‌రెడ్డిల ఆధ్వర్యంలో పింఛన్ల పంపిణీ చేపట్టారు. ఈ సందర్భంగా పాల్గొన్న టీడీపీ ఇన్‌చార్జి వైకుంఠం జ్యోతి మాట్లాడుతూ పింఛన్లను పింఛన్ లబ్దిదారులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. కూటమి ప్రభుత్వ దేశంలో ఏ రాష్ట్రంలోనూ లేని విధంగా పెద్ద మొత్తంలో పింఛన్లను అందజేస్తుందన్నారు. ప్రతినెలా ఒకటో తేదీన అధికారులు ఇంటి వద్దకు వచ్చి పింఛన్లను అందించడంలో దేశంలో మొదటిసారి అని పేర్కొన్నారు. చంద్రబాబు ప్రభుత్వం అందిస్తున్న ఎన్టీఆర్ భరోసా పింఛన్లు వృద్ధులు, వికలాంగులు, వితంతువులకు కొండంత భరోసానిస్తుందన్నారు. అలాగే గ్రామాల్లో మౌలిక వసతుల కల్పనకు కృషి చేస్తామన్నారు. ఎంపీడీఓ విజయలలిత, డిప్యూటీ ఎంపీడీఓ చక్రవర్తి, సచివాలయ సిబ్బంది, పార్లమెంటరీ ఆర్గనైజేషన్ సెక్రటరీ అబ్దుల్‌సుభాన్, ఆలూరు మార్కెట్‌యార్డు డైరెక్టర్ నభిరసూల్, సీనియర్ నాయకులు ఈజీ గోవింద్‌గౌడ్, సీహెచ్ శేషగిరి, తోకా వెంకటేష్, బాగోడి రాముడు, మాజీ కన్వీనర్ వీరన్నగౌడ్, దుర్గయ్య, తెలుగు యువత ప్రెసిడెంట్ బకాడి వీరేష్, బీజేపీ రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ చిదానంద, ప్రసాద్, ఉలిగన్న, జనసేన నాయకులు అశోక్, వరాల వీరేష్, టీడీపీ నాయకులు రాష్ట్ర మైనార్టీ కార్య నిర్వాహక కార్యదర్శి ఆదాం, ఐటీడీపీ భాస్కర్, హనుమంతు, గొల్ల తిమ్మారెడ్డి, మల్లికార్జున, కార్యకర్తలు పాల్గొన్నారు.

- విద్యార్థులకు పరీక్ష ప్యాడ్‌లు పంపిణీ చేసిన టీడీపీ ఇన్‌చార్జి

మండల కేంద్రమైన హొళగుంద లోని కస్తూరిబా గాంధీ గురుకుల బాలికల పాఠశాలలో ఆలూరు టీడీపీ ఇన్‌చార్జి వైకుంఠం జ్యోతి చేతులమీదుగా మండల తెలుగు యువత కార్యదర్శి బకాడీ వీరేష్ విద్యార్థినీలకు పరీక్ష ప్యాడ్‌లను పంపిణీ చేశారు. ఆలూరు టీడీపీ ఇన్‌చార్జి వైకుంఠం జ్యోతి మాట్లాడుతూ తెలుగు యువత కార్యదర్శి బకాడీ వీరేష్ లాగనే మిగతా వారు కూడా తమకు శాలువా, పూలమాలలు వేయడం కాకుండా ఇలాంటి సేవాభావం గల వస్తువులను అందించాలని పిలుపునిచ్చారు. ప్రతి ఒక్కరూ సేవాభావంతో ముందుకెళ్లాలన్నారు. విద్యార్థినీలు బాగా చదువుకుని ఉన్నతంగా రాణించాలని పిలుపునిచ్చారు. ఎస్ఐ దిలీప్‌కుమార్, మైనార్టీ నాయకులు అబ్దుల్‌సుభాన్, మోయిన్, ఆదాం, జాకీర్, అబ్దుల్ రహమాన్, సుభాన్, తాఎహర్‌లతో పాటు తోక వెంకటేష్, తిక్కస్వామి, మల్లికార్జున పాల్గొన్నారు.

రెండవ విడత మొబైల్ రికవరీ మేళా

నంద్యాల, డిసెంబరు 31, ప్రభాతవార్త ప్రతినిధిః నంద్యాల జిల్లా పోలీస్ కార్యాలయంలో 2025 సంవత్సరం రెండవ విడత మొబైల్ రికవరీ మేళా కార్యక్రమం నిర్వహించారు. 662 సెల్‌ఫోన్లను రికవరీ చేసి బాధితులకు అందజేశారు. మొబైల్ ఫోన్లు వివిధ రాష్ట్రాల నుండి అనగా మహారాష్ట్ర, తమిళనాడు, కర్నాటక, గోవా, తెలంగాణ మొదలగు రాష్ట్రాల నుండి మరియు ఆంధ్రప్రదేశ్‌లోని విశాఖపట్నం, తూర్పుగోదావరి, గుంటూరు, నెల్లూరు, కర్నూలు, కడప, అనంతపురం మొదలైన జిల్లాల నుండి 662 మొబైల్ ఫోన్లను రికవరీ చేసి బాధితులకు అందజేయడం జరిగింది. జిల్లా ఎస్పీ సునీల్ షోరాణ్ మాట్లాడుతూ ఇటీవల కాలంలో మొబైల్ మన జీవితంలో ఒక భాగమైందన్నారు. మొబైల్‌లో ప్రతిఒక్కరు వారి కుటుంబ వ్యాపార ఉద్యోగ సమాచారాలను ఒకరితో ఒకరు షేర్‌చేసుకోవడానికి ప్రస్తుతం బాగ వినియోగిస్తున్నారన్నారు. మొబైల్ ఫోన్లతో పాటు ప్రజల ఆస్తిని కాపాడాల్సిన బాధ్యత పోలీసులపై ఉంటుందని సెల్‌ఫోన్లు పొగొట్టుకున్న చోరీ అయిన వాటి పరిష్కారంపై నంద్యాల జిల్లా పోలీసులు ప్రత్యేక దృష్టి పెట్టారన్నారు. సెల్‌ఫోన్లను రికవరీచేయడంలో కృషిచేసిన సైబర్ క్రైమ్ ఇన్‌స్పెక్టర్ గౌతమి వారి సిబ్బందిని జిల్లా ఎస్పీ అభినందించార

మంత్రి పర్యటనపై స్థల పరిశీలన చేసిన కలెక్టర్

కోడుమూరు, డిసెంబర్ 31, ప్రభాతవార్త ః ఈ నెల 3వ తేదిన రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి అచ్చెనాయుడు కోడుమూరులో చేపట్టే పర్యటనకు సంబంధించిన స్థలాన్ని బుధవారం జిల్లా కలెక్టర్ డా.ఎ.సిరి పరిశీలించారు. స్థానిక జిల్లా పరిషత్ బాలుర పాఠశాల ఆవరణాన్ని కలెక్టర్ సందర్శించి ఆ తరువాత కార్యక్రమంపై నిర్వహించే కార్యక్రమాలపై ఇక్కడికి వచ్చిన అధికార బృందంతో సమీక్షించారు. భారీ వర్షాల మూలంగా నష్ట పోయిన ఉల్లి రైతులను ఆదుకునేందుకు కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు కోడుమూరులో ఉల్లి రైతులకు పరిహారం అందించే కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు కలెక్టర్ పేర్కొన్నారు. అధిక వర్షాలకు నష్ట పోయిన ఉల్లి రైతులకు హెక్టార్‌కు 50వేల రూపాయలను మంత్రి అందజేయనున్నారన్నారు. కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ అధికార యంత్రాంగాన్ని సూచించారు. కలెక్టర్ వెంట కర్నూలు ఆర్డీవో సందీప్ కుమార్, జిల్లా వ్యవసాయ అధికారి వరలక్ష్మీ, జిల్లా హార్టికల్చర్ అధికారి రాధాక్రిష్ణారెడ్డి,బిందు సేద్యం అధికారి ఫిరోజ్‌ఖాన్, కోడుమూరు ఉద్యానవణ అధికారి మదన్‌మోహన్, స్థానిక వ్యవసాయ అధికారి రవిప్రకాష్‌లతో పాటు మండల స్థాయి అధికారులు ఉన్నారు. **పాఠశాల స్థలంను ఆక్రమించిన బంకులను తొలగించాలని కలెక్టర్‌కు వినతి ః** స్థానిక జిల్లా పరిషత్ బాలుర పాఠశాలకు సంబంధించిన స్థలాన్ని ఆక్రమించిన బంకులను తొలగించాలని విద్యార్థి సంఘం నాయకులు రంగస్వామి జిల్లా కలెక్టర్ డా.ఎ.సిరికి వినతి పత్రంను అందజేశారు. ఇక్కడున్న ప్రధాన రహదారికి అడ్డదిడ్డంగా వేసిన బంకుల వల్ల విద్యార్థులకు తీవ్ర ఇబ్బందులు కలుగజేస్తున్నాయని విన్నవించారు.

బనగానపల్లెలో నూతన ఆర్డీవో కార్యాలయం ప్రారంభం

: ఇంచార్జి ఆర్డీవోగా బాధ్యతలు స్వీకరించిన డోన్ ఆర్డీవో నరసింహులు : బనగానపల్లెను జిల్లాలో అభివృద్ధిలో అగ్రగామిగా చేస్తా : బనగానపల్లె ఆర్డీవో నరసింహులు

బనగానపల్లె, డిసెంబర్ 31, ప్రభాతవార్త : రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు నూతనంగా ఏర్పాటు చేసిన బనగానపల్లె రెవెన్యూ డివిజన్ బుధవారం నుంచి అధికారికంగా కార్యకలాపాలు ప్రారంభించింది. ఈ మేరకు జిల్లా కలెక్టర్ అదేశాలమేరకు డోన్ రెగ్యులర్ ఆర్డీవోగా విధులు నిర్వహిస్తున్న నరసింహులు బుధవారం స్థానిక తాసిల్దార్ కార్యాలయం ప్రాంగణంలో నూతన రెవెన్యూ ఆర్డీవో కార్యాలయానికి ప్రారంభోత్సవం చేసి పదవీ బాధ్యతలను స్వీకరించారు. ఆయన మాట్లాడుతూ బనగానపల్లెను నూతన రెవెన్యూ డివిజన్ గా ఏర్పాటుకు ఎంతో ఏర్పాటుకు ఎంతగానో కృషిచేసిన రాష్ట్ర రోడ్ల భవనాల శాఖ మంత్రి బీసీ జనార్ధనరెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. ఆయన విలేకరులతో మాట్లాడుతూ ప్రజలకు మరింత సేవలను అందించాలన్న ఉద్దేశ్యంతో ప్రభుత్వం ఈ కొత్త రెవిన్యూ డివిజన్ ఏర్పాటు చేసిందని అన్నారు. రెవెన్యూ డివిజన్ పరిధిలో 5 మండలాలు, 118 రెవెన్యూ గ్రామాలు, 102 గ్రామ పంచాయతీలు, 2011 జనాభా లెక్కల ప్రకారం 2,91,13 వేల జనాభా ఉన్నట్లు ఆయన వెల్లడించారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు సమర్థవంతంగా, సక్రమంగా అమలు చేస్తామని ఆయన స్పష్టం చేశారు. ప్రభుత్వ భూములు కాపాడుతూ, రైతుల భూ సమస్యలు సక్రమంగా పరిష్కరించేలా చర్యలు తీసుకుంటామన్నారు. ప్రభుత్వ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికి సక్రమంగా అందేలా చర్యలు తీసుకుంటామన్నారు. డివిజన్ల లోని తహశీల్దార్లు, సిబ్బంది సహకారంతో బనగానపల్లె రేవిన్యూ డివిజన్ ను జిల్లాలో అభివృద్ధి, అగ్రగామిగా ఉండేలా కృషి ముందు ఉండేలా కృషి చేస్తానని ఆర్డీవో అన్నారు. బనగానపల్లె నియోజకవర్గంలోని వివిధ మండలాల తహసీల్దార్లు సిబ్బంది పాల్గొన్నారు.

గంటలు గడుస్తున్నా కనిపించని చైర్మన్, అధికారులు..

: ఆదోని మున్సిపల్ హాల్‌లో కౌన్సిలర్ ఫైర్ కౌన్సిల్ వాయిదా..

ఆదోని క్రైమ్, డిసెంబర్ 31, ప్రభాతవార్త : ఆదోని మున్సిపల్ అధికారులు, చైర్మన్ తీరుపై కౌన్సిలర్ వెల్లాల లలితమ్మ తీవ్రస్థాయిలో మండిపడ్డారు. బుధవారం నిర్వహించిన మున్సిపల్ కౌన్సిల్ సమావేశంలో ప్రజా సమస్యలను చర్చించాల్సిన బడ్జెట్ సమావేశాన్ని అధికారులు కాలక్షేపంగా మార్చేశారని ఆమె ధ్వజమెత్తారు. నిర్ణీత సమయం ప్రకారం ఉదయం 11 గంటలకే తాము కౌన్సిల్ హాలుకు చేరుకున్నామని, అయితే గంటలు గడుస్తున్నా అటు అధికారులు గానీ, ఇటు చైర్మన్ గానీ రాకపోవడం వారి బాధ్యతారాహిత్యానికి నిదర్శనమని విమర్శించారు. మధ్యాహ్నం 12:20 గంటలైనా సమావేశం ప్రారంభించకపోవడంపై ఆమె తీవ్ర అసహనం వ్యక్తం చేశారు. ఓట్లు వేసి గెలిపించిన ప్రజల సమస్యలను గాలికి వదిలేసి, సమయపాలన పాటించకుండా ఇష్టానుసారంగా వ్యవహరించడం ఎంతవరకు సమంజసమని ఆమె నిలదీశారు. వైసీపీ కౌన్సిలర్లకు సమయానికి రాకుండా, బాధ్యత లేకపోవడం విచారకరమని ఆవేదన వ్యక్తం చేశారు. సమావేశం ఉందో లేదో స్పష్టత ఇవ్వాలని డిమాండ్ చేయగా, సమాధానం చెప్పలేక అధికారులు నీళ్లు నమలడం వారి అసమర్థతను చాటిచెబుతోందని ఎద్దేవా చేశారు. ప్రజల పట్ల, కౌన్సిల్ పట్ల అధికారులకు ఉన్న గౌరవం ఇదేనా అని ఆమె నిప్పులు చెరిగారు.

వృద్ధులకు, వితంతువులకు ఉచితంగా చీరల పంపిణీ

: మానవత్వం చాటుకున్న టిడిపి పట్టణ మహిళా ఉపాధ్యక్షురాలు : కలుబండి శిరీష పేదరిక కుటుంబాలకు నూతన వస్త్రాలు అందించడం అభినందనీయం : శ్రీశైలం నియోజకవర్గం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి ఆశీస్సులతో రాజకీయంగా అవకాశం

ఆత్మకూరు డిసెంబర్ 31 ప్రభాతవార్త : క్రిస్మస్ పండుగను పురస్కరించుకొని నూతన సంవత్సరంలో అడుగు పెడుతున్న సందర్భంగా పేదరికంలో ఉన్న వితంతువులకు వృద్ధులకు నేనున్నానంటూ మానవత్వం చాటుకొని 100 పైగా మున్సిపల్ పారిశుద్ధ్య కార్మికులకు చీరల పంపిణీ కార్యక్రమాన్ని టిడిపి పట్టణ ఉపాధ్యక్షురాలు కలుబండి శిరీష ఆధ్వర్యంలో బుధవారం టిడిపి కార్యాలయం ముందు చర్చి ప్రార్థన మందిరం లో పంపిణీ చేశారు అతిథులకు శాలువాలు పూలమాలలతో ఘనంగా సన్మానించారు అనంతరం వృద్ధులకు వితంతువులకు చీరలు పంపిణీ చేసి ఏర్పాటుచేసిన సమావేశంలో ఈ సందర్భంగా మున్సిపల్ పారిశుద్ధ్య కార్మిక మహిళలు మాట్లాడుతూ టిడిపి పార్టీలో రాజకీయంగా మహిళల అభ్యున్నతి కోసం పాటుపడుతూ పార్టీ బలోపేతానికి మహిళలను అందరిని చైతన్యం చేస్తూ శ్రీశైలం నియోజకవర్గం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి ఆశీస్సులతో సేవా కార్యక్రమాలు చేయడం మంచి శుభ పరిణామం అని కొనియాడారు ముఖ్యంగా క్రిస్మస్ పండుగ పురస్కరించుకొని నూతన సంవత్సరంలో అడుగు పెడుతున్న సందర్భంగా వృద్ధులకు వితంతువులకు నూతన చీరలను కలబండి శిరీష ఆధ్వర్యంలో పంపిణీ చేయడం గొప్ప విషయమని కొనియాడారు అన్ని దానాల కన్నా అన్నదానం ఎంతో ముఖ్యమని ఆకలితో ఉన్న పేద ప్రజలకు శిరీష లాంటి మహిళలు ఎందరో ఆదర్శంగా నిలువాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో టిడిపి పార్టీ నాయకులు కార్యకర్తలు వృద్ధులు వితంతువులు మహిళలు మున్సిపల్ పారిశుద్ధ్య కార్మికులు శిరీష కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

హామారాఘర్ చిన్నారులకు చలికోట్లు పంపిణీ

వెల్దుర్తి, డిసెంబర్ 31, ప్రభాతవార్త : కర్నూలు జిల్లా ఉలిందకొండ గ్రామ సమీపంలో ఎన్‌హెచ్44 జాతీయరహదారి ప్రక్కన ఉన్న హమారాఘర్ (ముస్లిం మహిళలు, చిన్నారుల)అనాథ శరణాలయంలో విద్యను అభ్యసిస్తున్న ముస్లిం చిన్నారులకు బుధవారం స్ఫూర్తి సేవా సంస్థ ఆధ్వర్యంలో చలికోట్లు(స్వెటర్లు) పంపిణీ చేశారు. కీర్తిశేషులు సంగిశెట్టి లక్ష్మయ్య జ్ఞాపకార్థం వారి కుమారులు స్ఫూర్తిసేవా సంస్థ నిర్వాహకులు ఆర్యన్‌మధు,కమిటీ సభ్యులు,హెల్పింగ్‌హ్యాండ్స్ సొసైటీ అధ్యక్షులు వి.యం.హరిసింహానాయుడుతో కలిసి దాదాపు 20 మందికి స్వెటర్లు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి ఒక్కరు తమకు ఉన్న దాంట్లో కొంత సేవా కార్యక్రమాలతో నిరుపేదలను ఆదుకోవాలని పిలుపునిచ్చారు. దీంతో సేవచేస్తున్న వారి కుటుంబాలు సుఖసంతోషాలతో జీవనం సాగిస్తారని ఆ దేవుని ఆశీస్సులు పొందుతారన్నారు. ఈ కార్యక్రమంలో స్ఫూర్తిసేవా సంస్థ నిర్వాహకులు ఆర్యన్‌మధు, హెల్పింగ్‌హ్యాండ్స్ సొసైటీ అధ్యక్షులు వి.యం.హరిసింహానాయుడు, బలిజశివయ్య, స్ఫూర్తి టీమ్ సభ్యులు దినేష్, వసంత్ తదితరులు పాల్గొన్నారు.

క్రీడల్లో ప్రతిభ కనపర్చిన తొగర్చెడు విద్యార్థులు

క్రిష్ణగిరి, డిసెంబర్ 31, ప్రభాతవార్త : మండల పరిదిలోని తొగర్చెడు గ్రామంలో జిల్లా ఉన్నత పాఠశాలకు చెందిన ఇద్దరు విద్యా ర్థులు కర్నూలులో జరిగిన రాష్ట్రస్థాయిరగ్బీ సబ్‌జూనియర్ పోటీల్లో ప్రతిభ కనపర్చినారు.బాలుర విభాగంలో కర్నూలు జిల్లా జట్టు ద్వితీయస్థానం సాదించి సిల్వర్ మెడల్ గెలుచుకున్నారు.పాఠశాలకు చెందిన 6వ తరగతి చదువుచున్న అరవింద్,బాలికల విభాగంలో 7వ తరగతి చదువుచున్న రజియా జట్టులో ప్రతిభ కనపరిచి జట్టు విజయానికి కారుకులు అయ్యారు. వీరిని పాఠశాల ఉపాద్యాయులు అభినందనలు తెలియజేశారు. వీ రిని ఉత్తమ క్రీడాకారులుగా తీర్చిదిద్దిన ఫిజికల్ డైరక్టర్‌ను శ్రీనివాసులను అభినందించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాద్యాయులు నాగరాజు ఉపాద్యాయులు రవికుమార్, హామీద్, చిన్న శేషన్న, భాషా, మద్దిలేటి తదితరులు పాల్గొన్నారు.

ఎస్టీయూ ఆధ్వర్యంలో నూతన క్యాలెండర్, డైరీ ఆవిష్కరణ

– ఉపాధ్యాయ రంగ సమస్యలపై ఐక్యంగా పోరాడతాం – ఎస్టీయూ నాయకులు

ఆదోనిటౌన్, డిసెంబర్ 31, ప్రభాతవార్త; రాష్ట్రోపాధ్యాయ సంఘం (ఎస్టీయూ) ఆదోని పట్టణ శాఖ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు ఎస్.భీమరాజు, పి.గంగానాయక్‌ల ఆధ్వర్యంలో ఎస్టీయూ రూపొందించిన 2026 నూతన సంవత్సర నూతన డైరీ, క్యాలెండర్‌లను బుధవారం ఆవిష్కరించారు. ప్రభుత్వ ఉత్తర్వులను పొందుపరుస్తూ రూపొందించిన డైరీ అనుబంధ జీవో పుస్తకాన్ని ఆదోని మున్సిపల్ కమిషనర్ ఎం.కృష్ణ చేతులమీదుగా పట్టణ శాఖ అధ్యక్షతన అందించారు. ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ ఎం.కృష్ణ మాట్లాడుతూ ఎస్టీయూ ఆధ్వర్యంలో నూతన సంవత్సర క్యాలెండర్, డైరీని ఆవిష్కరించడం సంతోషంగా ఉందన్నారు. అనంతరం ఎస్టీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం.సి.సుంకన్న, ఎస్టీయూ నాయకులు సి.నాగరాజు, మహదేవప్ప, రమేష్‌నాయుడు, లోక్యనాయక్, వీరచంద్రయాదవ్ మాట్లాడుతూ ఉపాధ్యాయరంగ సమస్యలపై ఐక్యంగా పోరాడతామన్నారు. ఉపాధ్యాయుల సమస్యలను ప్రభుత్వం పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్టీయూ నాయకులు నిరంజన్, ప్రహ్లాద, సుభాని, మారయ్య, రాజ, సతీష్, ప్రసాద్, శ్రీనివాసులు, జంబులయ్య, శేఖర్, రవితేజగౌడ్ పాల్గొన్నారు.

ఆరోగ్యశ్రీని అనారోగ్యశ్రీగా మార్చిన చంద్రబాబు ప్రభుత్వం

– ఆరోగ్యశ్రీ సేవలు నిర్వీర్యం చేసిన ఘనత చంద్రబాబుదే

– వైఎస్సార్సీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి ఎస్.గోపాల్‌రెడ్డి ధ్వజం



ఆదోనిలీగల్, డిసెంబరు 31, ప్రభాతవార్త; ఆరోగ్యశ్రీ పథకాన్ని అనారోగ్యశ్రీ పథకంగా చంద్రబాబు ప్రభుత్వం మార్చిందని వైఎస్సార్సీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి ఎస్.గోపాల్‌రెడ్డి ఆరోపించారు. బుధవారం స్థానిక పార్టీ కార్యాలయం వద్ద ఆయన విలేకరులతో మాట్లాడుతూ గత వైఎస్సార్సీపీ ప్రభుత్వ హయాంలో ఆరోగ్యశ్రీ కార్డు చేతిలో పట్టుకుని ఏ కార్పొరేట్ ఆసుపత్రిలో కాలు పెట్టినా ఎటువంటి రోగానికైనా ఆరోగ్యశ్రీ వర్తించేదన్నారు. నేడు ఏ కార్పొరేట్ ఆసుపత్రికి వెళ్లినా ఏ రోగానికైనా ఆరోగ్యశ్రీ వర్తించదని, వైద్యానికి అయ్యే ఖర్చునకు సంబంధించి బిల్స్ ఇవ్వడం జరుగుతుందన్నారు. మీరు సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా పైకమం తెప్పించుకోవాలని నచ్చజెప్పి వైద్యం చేస్తున్నారన్నారు. ఆసుపత్రి వారు ఇచ్చిన బిల్లులు తీసుకుని వాటిని ఏ విధంగా సీఎం రిలీఫ్‌ఫండ్‌కు పంపాలో తెలియక మధ్య దళారులను ఆశ్రయించి బాధితులు మోసపోతున్నారన్నారు. రిలీఫ్ ఫండ్‌కు పంపించిన బిల్లులో ప్రభుత్వం కోత పెట్టి రూ.లక్ష బిల్లులు పంపిస్తే రూ.30 వేలు లేదా రూ.40 వేలు చందబ్రాబు ప్రభుత్వం మంజూరు చేస్తుందన్నారు. దీంతో పేద, సామాన్య, మధ్యతరగతి ప్రజలు ఆర్థికంగా నష్టపోతున్నారన్నారు. ఆరోగ్యశ్రీ పథకాన్ని పూర్తి స్థాయిలో ఆసుపత్రుల్లో వర్తించేలా చంద్రబాబు ప్రభుత్వం చర్యలు తీసువాలని, అన్ని వర్గాల ప్రజలకు వైద్యం అందేలా చూడాలన్నారు. లేనిపక్షంలో ప్రజలతో కలిసి ఆందోళనలకు పూనుకుంటామని హెచ్చరించారు.

పేద వృద్ధులకు చేయూతనందిస్తా

గూడూరు, డిసెంబర్ 31, ప్రభాతవార్త ః పేద వృద్ధులకు చేయూతనందిస్తానని కోడుమూరు వైసీపీ మాజీ శాసన సభ్యులు డాక్టర్ జరదొడ్డి సుధాకర్ అన్నారు. బుధవారం తన స్నేహితుని జ్ఞాపకార్థంకై వృద్ధుల ఇళ్లకు వెళ్లి మానవతాదకృపదాన్ని చాటుకున్నారు.ఈ మేరకు ఆయన సతీసమేత్తంగా వృద్ధుల వద్దకు వెళ్లి వారికి బోజన సదుపాయాలు కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేద వృద్ధులను ఆదుకోవడమే గాక వారికి అండగా నిలుస్తానన్నారు.

సర్పంచ్‌కు మాతృ వియోగం

– నివాళులు అర్పించిన ప్రదీప్‌రెడ్డి

మంత్రాలయం, డిసెంబర్ 31, ప్రభాతవార్త; మండల పరిధిలోని మాలపల్లి గ్రామ సర్పంచ్ సీతారామిరెడ్డికి బుధవారం మాతృ వియోగం సంభవించింది. సర్పంచ్ తల్లి అయిన బళ్లారి భీమమ్మ(93) అనారోగ్యంతో మృతి చెందారు. సమాచారం తెలుసుకున్న వైసీపీ జిల్లా ఉపాధ్యక్షులు ప్రదీప్‌రెడ్డి సీతారామిరెడ్డి కుటుంబాన్ని పరామర్శించారు. భీమమ్మ మృత దేహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. సర్పంచ్ కుటుంబ సభ్యులు ధైర్యంగా ఉండాలని భరోసానిచ్చారు. నివాళులు అర్పించిన వైసీపీ మండల ఇన్‌చార్జి విశ్వనాథ్‌రెడ్డి ఉన్నారు.

మెడికవర్ హాస్పిటల్స్ 2026 క్యాలెండర్ల ఆవిష్కర

కర్నూలు హాస్పిటల్, డిసెంబర్ 31, ప్రభాతవార్త : మెడికవర్ హాస్పిటల్స్, కర్నూలు 2026 సంవత్సరానికి సంబంధించిన క్యాలెండర్లను ఆంధ్రప్రదేశ్ ఉపలోకాయుక్త శ్రీమతి పి. రజని గారు ఘనంగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా పి. రజని గారు మాట్లాడుతూ, ప్రజల రోజువారీ జీవితంలో ఆరోగ్యంపై అవగాహన కలిగించే విధంగా రూపొందించిన క్యాలెండర్లు ఎంతో ఉపయోగకరమని తెలిపారు. ఆరోగ్య సంరక్షణ రంగంలో మెడికవర్ హాస్పిటల్స్ అందిస్తున్న సేవలు ప్రశంసనీయం అని పేర్కొన్నారు.మెడికవర్ హాస్పిటల్స్ కర్నూలు హెడ్ శ్రీ మహేశ్వర్ రెడ్డి గారు మాట్లాడుతూ, "ప్రజల ఆరోగ్యమే మా ప్రధాన లక్ష్యం. ఆసుపత్రిలో మాత్రమే కాకుండా, ఇలాంటి అవగాహన కార్యక్రమాల ద్వారా కూడా ప్రజలకు ఆరోగ్య సందేశాన్ని చేరవేయాలని మెడికవర్ హాస్పిటల్స్ కృషి చేస్తోంది. 2026 క్యాలెండర్లు ప్రతి రోజు ఆరోగ్యాన్ని గుర్తు చేసేలా రూపొందించాం" అని తెలిపారు. ఈ కార్యక్రమంలో మెడికవర్ హాస్పిటల్స్ మార్కెటింగ్ హెడ్ ఖాదర్ బాషా గారు మరియు అక్కడి ఆఫీస్ సిబ్బంది నిర్మల్ రెడ్డి పాల్గొన్నారు.

ఎన్టీఆర్ భరోసా.. పేదలకు ఇచ్చిన భరోసా..

– ఒకరోజు ముందుగానే పింఛన్ల పంపిణీ



మంత్రాలయం, డిసెంబరు 31, ప్రభాతవార్త; ఎన్టీఆర్ భరోసా పేదలకు భరోసా కల్పిస్తందని మంత్రాలయం టీడీపీ ఇన్‌చార్జి ఎన్.రాఘవేంద్రరెడ్డి పేర్కొన్నారు. బుధవారం మండలం లోని మాలపల్లి గ్రామంలో నిర్వహించిన పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో మంత్రాలయం టీడీపీ ఇన్‌చార్జి రాఘవేంద్రరెడ్డితో పాటు బీజేపీ ఇన్‌చార్జి విష్ణువర్ధన్‌రెడ్డి, జనసేన ఇన్‌చార్జి లక్ష్మన్నతో కలిసి పాల్గొన్నారు. ఆయన లబ్ధిదారులతో నేరుగా మమేకమై మాట్లాడుతూ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతిఒక్కరికి చేరేలా కూటమి ప్రభుత్వం కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటోందన్నారు. పేదల సంక్షేమమే లక్ష్యంగా, ప్రజల జీవితాల్లో నిజమైన మార్పు తీసుకొచ్చే విధంగా పాలన సాగుతోందన్నారు. సూపర్ సిక్స్ పథకాలు సూపర్ హిట్ అయ్యాన్నారు. తల్లికి వందనం కింద 67.27 లక్షల మంది విద్యార్థులకు నేరుగా రూ.10,090 కోట్లు అందించడం జరిగిందన్నారు. అన్నదాత సుఖీభవ పథకం కింద 40 లక్షల మంది రైతులకు రూ.6300 కోట్లు అందించడం జరిగిందన్నారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ పథకం ద్వారా ఇప్పటివరకు రూ.1144 కోట్లు ఖర్చు చేసిందన్నారు. ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల కోసం ఇప్పటివరకు మొత్తం రూ.50 వేల కోట్లు కేటాయించడం జరిగిందన్నారు. ఆటో డ్రైవర్లకు చేయూతనగా ఒక్కో డ్రైవర్‌కు రూ.15 వేలు చొప్పున 2.90 లక్షల మందికి రూ.436 కోట్లను అందించడం జరిగిందన్నారు. పేదలు మెచ్చిన ప్రభుత్వం కూటమి ప్రభుత్వమని, పేదల సంక్షేమానికి అహర్నిశలు కట్టుబడి ఉందన్నారు. మంత్రాలయం మండలాధ్యక్షులు గోపాల్‌రెడ్డి, మాజీ జెడ్పీటీసీ ఆర్.లక్ష్మయ్య, జిల్లా అధికార ప్రతినిధి చావిడి వెంకటేష్, డైరెక్టర్ లక్ష్మన్న, బి.వీరేష్, చంద్ర, హనుమంతు, బీజేపీ మండలాధ్యక్షులు శ్రీకృష్ణ, బీజేపీ జనరల్ సెక్రటరీ నాగరాజు, నరసింహులు, వేమిరెడ్డి, ముత్తురెడ్డి, సొలాహల్లి శివరాముడు, నరసన్న, శంసాద్దీన్, రంగస్వామి, బుడ్డన్న, తాయప్ప, ముక్కన్న, కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

3న కౌలుట్ల చెన్నకేశవస్వామి దేవస్థానంలో వేలం పాటలు

దేవనకొండ, డిసెంబరు 31, ప్రభాతవార్త; మండలంలోని కప్పట్రాళ్ల రిజర్వ్ ఫారెస్టులో వెలిసిన కౌలుట్ల చెన్నకేశవస్వామి దేవస్థానంలో జనవరి 3వ తేదీన ఉదయం 10;30 గంటలకు తలనీలాలు, టెంకాయలకు సంబంధించి బహిరంగ వేలంపాటలు నిర్వహిస్తున్నట్లు దేవస్థాన కార్యనిర్వహణాధికారి ఆర్.వీరయ్య తెలిపారు. గురువారం ఆయన మాట్లాడుతూ వేలం పాటలో పాల్గొనే పాటదారులు తలనీలాల వేలం పాటకు రూ.50 వేలు ధరావత్తు చెల్లించి పాటలో పాల్గొనాలన్నారు. అలాగే టెంకాయల వేలంలో పాల్గొనే ప్రతి పాటదారుడు రూ.10 వేలు ధరావత్తు చెల్లించాలన్నారు. ఈ వేలం కాలపరిమితి 29-01-2026 నుంచి 28-01-2027 వరకు ఉంటుందన్నారు. వేలంపాట ముగిసన వెంటనే ఎహచ్చు పాటపాడిన వారు మొత్తం వేలంలో డిపాజిట్ పోనూ పూర్తిగా చెల్లించి, రశీదు పొందాలన్నారు. దేవస్థాన నియమ, నిబంధనలకు లోబడే పాటదారులు నడుచుకోవాలన్నారు. మరిన్ని వివరాలకు 7569799469 నంబర్‌ను సంప్రదించాలన్నారు.

రహదారిని బాగు చేయాలని వినతి

దేవనకొండ, డిసెంబరు 31, ప్రభాతవార్త; మండలకేంద్రమైన దేవనకొండలోని 3వ వార్డు చాకలి వీధి నుంచి ముస్లీం ఈద్గా మీదుగా వెలుగు కార్యాలయం భవనం వరకు గల రస్తా గుంతలమయమై రైతుల ఎడ్ల బండ్లకు, వాహనాలకు నడవడానికి అసౌకర్యంగా మారిందని, రహదారిపై మట్టి వేసి బాగు చేయాలని జనసేన పార్టీ నాయకులు, రైతులు కోరారు. ఈ మేరకు బుధవారం పంచాయతీ కార్యదర్శి రాముడుకు వినతి పత్రం అందించారు. జనసేన పార్టీ నాయకులు ఎ.ఉచ్చీరప్ప, బి.రామాంజనేయులు, నాగరాజు, పరమేష్, పంచాయతీ వార్డు సభ్యులు తపాల రామాంజినేయులు, రైతులు పాల్గొని మాట్లాడారు. చాలా రోజుల నుంచి ఈ మార్గంలో ప్రయాణించేందుకు ప్రజలు, రైతులు ఇబ్బందులు పడుతున్నారన్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి రహదారిని బాగు చేయాలని విజ్ఞప్తి చేశరు.

రీ సర్వేపై అవగాహన సదస్సు

హాలహర్వి, డిసెంబరు 31, ప్రభాతవార్త; గ్రామాల్లో భూ సమస్యల పరిష్కారం చేసేందుకు రీ సర్వే నిర్వహిస్తున్నట్లు డిప్యూటీ తహసీల్దార్ బ్రహ్మయ్య అన్నారు. బుధవారం మండలంలోని నిట్రవట్టి గ్రామంలో భూ రీ సర్వేపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో భూ సమస్యలను పరిష్కరించాలన్న లక్ష్యంతో రీ సర్వే చేయడం జరుగుతుందన్నారు. రీ సర్వే వల్ల రైతులు భూమి హద్దులు గుర్తించి రైతుల సమస్యలను పరిష్కరించడం జరుగుతుందన్నారు. అలాగే ప్రభుత్వ భూములు గుర్తించి హద్దులు వేస్తామన్నారు. ఈ అవకాశాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. మండల సర్వేయర్ మంజులభార్గవి, వీఆర్వోలు హనుమంతు, బ్రహ్మానందం, సతీష్, వీరేష్, రైతులు పాల్గొన్నారు.

పింఛన్ పంపిణీలో అక్రమాలు జరిగితే సహించేది లేదు

హాలహర్వి, డిసెంబరు 31, ప్రభాతవార్త; సచివాలయ ఉద్యోగులు పింఛన్ పంపిణీలో అక్రమ వసూళ్లకు పాల్పడితే సహించేది లేదని ఎంపీడీఓ వరలక్ష్మీ హెచ్చరించారు. బుధవారం మండలంలోని నిట్రవట్టి గ్రామంలో ఆమె పర్యటించారు. పింఛన్ల పంపిణీ కార్యక్రమాన్ని పరిశీలించారు. లబ్ధిదారులను విచారించారు. పింఛన్ల పంపిణీ సమయంలో ఎవరైనా డబ్బులు అడిగితే ఇవ్వకూడదన్నారు. తొలి రోజే పింఛన్ల పంపిణీ పూర్తి అయ్యేలా కృషి చేయాలని సచివాలయ సిబ్బందికి సూచించారు. సచివాలయంలో రికార్డులు పరిశీలించారు. సచివాలయ ఉద్యోగులు సమయపాలన పాటించాలని ఆదేశించారు. విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈమె వెంట పంచాయతీ కార్యదర్శి నరసింహా, సచివాలయ ఉద్యోగులు ఉన్నారు.

నిట్రవట్టిలో ఎంపీడీఓ పర్యటన

హాలహర్వి, డిసెంబరు 31, ప్రభాతవార్త; మండలంలోని నిట్రవట్టి గ్రామంలో బుధవారం ఎంపీడీఓ వరలక్ష్మి పర్యటించారు. గ్రామంలో చేపట్టిన ప్రత్యేక పారిశుద్ధ్య కార్యక్రమాల్లో భాగంగా రహదారి అంచున పేరుకుపోయిన పశువుల పేడ దిబ్బలను, చెత్త కుప్పలను జేసీబీ సాయంతో తక్షణమే తొలగించారు. పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని, రహదారులపై వ్యర్థాలను వేయరాదని గ్రామస్తులకు సూచించారు. తాగునీటి సమస్య పరిష్కారం, పారిశుద్ధ్య పనుల పరిశీలనలో భాగంగా పక్కనే ఉన్న కాలనీవాసులు తమకు ఎదురవుతున్న తాగునీటి పైపులైన్ సమస్యను ఎంపీడీఓ దృష్టికి తీసుకొచ్చారు. దీనిపై సానుకూలంగా స్పందించిన ఆమె పైపులైన్ సమస్యను క్షణ ంగా పరిశీలించి వెంటనే కొత్త పైపులను వేయిస్తామని ప్రజలకు హామీ ఇచ్చారు. ఈఓపీఆర్‌డీ నాగరాజు, గ్రామ సర్పంచ్ విజయమ్మ, పంచాయతీ కార్యదర్శి రామకృష్ణ, సిబ్బంది పాల్గొన్నారు.

మొక్కలతో నూతన సంవత్సరం స్వాగతం

: జిల్లా కలెక్టర్ ఏ సిరి

కర్నూల్ హాస్పిటల్, డిసెంబర్ 31, ప్రభాతవార్త : నూతన సంవత్సరానికి బొకేలు, స్వీట్

ప్రజా సంక్షేమమే లక్ష్యంగా నంద్యాల జిల్లా ప్రగతి పథంలో ముందుకు

: 2025లో పరిపాలనకు కొత్త దిశ చూపిన జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి

నంద్యాల, డిసెంబర్ 31 ప్రభాతవార్త ప్రతినిధి :

2025 సంవత్సరంలో నంద్యాల జిల్లా అభివృద్ధి, ప్రజా సంక్షేమం, పారదర్శక పరిపాలన రంగాల్లో గణనీయమైన ప్రగతిని సాధించిందని జిల్లా కలెక్టర్ శ్రీమతి జి. రాజకుమారి అన్నారు. ప్రజలకు చేరువైన పరిపాలనతో జిల్లాలోని సమస్యలకు వేగవంతమైన పరిష్కార మార్గాలు చూపడమే లక్ష్యంగా పాలన కొనసాగించామని పేర్కొన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు, ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేలా క్షేత్రస్థాయిలో పటిష్టమైన పర్యవేక్షణ చేపట్టామని తెలిపారు. ప్రతి నెల ఒకటవ తేదీనే 97 శాతం వరకు ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల పంపిణీ విజయవంతంగా చేపట్టినట్లు వెల్లడించారు. వ్యవసాయ రంగంలో సాధారణ విస్తీర్ణంతో పోలిస్తే ఈ ఏడాది అదనంగా 65 వేల హెక్టార్ల సాగు విస్తీర్ణాన్ని పెంచినట్లు తెలిపారు. ఉద్యాన పంటల అభివృద్ధిలో భాగంగా సాధారణ పండ్ల తోటల విస్తీర్ణానికి అదనంగా 10 వేల ఎకరాల్లో పండ్ల తోటల సాగును విస్తరించామని, నూతనంగా ఆయిల్ ఫామ్, యాపిల్ వంటి పంటల సాగును జిల్లాలో ప్రవేశపెట్టినట్లు పేర్కొన్నారు. చేపల ఉత్పత్తి రంగంలో 44 వేల మెట్రిక్ టన్నుల నుంచి 67 వేల మెట్రిక్ టన్నుల వరకు ఉత్పత్తిని పెంచినట్లు తెలిపారు. పరిశ్రమల రంగంలో ఈ ఏడాది రెండు నూతన సిమెంట్ పరిశ్రమలను.. అల్ట్రాటెక్, రామ్‌కో ఫ్యాక్టరీలను జిల్లాకు తీసుకువచ్చామని తెలిపారు. అలాగే రూ.78.87 కోట్ల పెట్టుబడితో 1,476 సూక్ష్మ, మధ్య తరహా పరిశ్రమలను ఏర్పాటు చేసి 5,560 మందికి ఉపాధి అవకాశాలు కల్పించినట్లు వివరించారు. సోలార్, విండ్ విద్యుత్ ప్రాజెక్టుల నిర్మాణానికి దాదాపు 15 వేల ఎకరాల భూమిని కేటాయించినట్లు జిల్లా కలెక్టర్ తెలిపారు. ఉపాధి కల్పనలో భాగంగా జిల్లాలో 60 జాబ్ మేళాలు నిర్వహించి 5,285 మందికి ఉద్యోగ అవకాశాలు కల్పించినట్లు తెలిపారు. ప్రభుత్వ, కార్పొరేట్ సామాజిక నిధులతో ప్రభుత్వ సంక్షేమ వసతి గృహాలలో ఆర్వో ప్లాంట్లు, మరుగుదొడ్ల నిర్మాణాలు చేపట్టామని పేర్కొన్నారు. జాతీయ రహదారులు 167కె, 340బి, 340సి నిర్మాణాలకు సంబంధించి 100 శాతం భూసేకరణ పూర్తి చేసినట్లు తెలిపారు. మొంథా తుఫాను సమయంలో తక్షణ చర్యలు చేపట్టి ప్రజలను రక్షించినట్లు వివరించారు. పిజిఆర్ఎస్‌ను పగడ్బందీగా నిర్వహిస్తూ ప్రజా సమస్యలను వేగవంతంగా పరిష్కరిస్తున్నామని, ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను విస్తృతంగా ప్రజల్లోకి తీసుకెళ్లడం ద్వారా ప్రజల సంతృప్తి స్థాయిని పెంపొందించామని తెలిపారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ పథకాల సమర్థ అమలులో జిల్లా యంత్రాంగం సమన్వయంతో పనిచేసిందని పేర్కొన్న కలెక్టర్, ప్రజల నమ్మకాన్ని నిలబెట్టుకుంటూ 2026లో మరింత అభివృద్ధి సాధించే దిశగా కృషి చేస్తామని స్పష్టం చేశారు.

ప్రతిఇంటా..ఒకరోజు ముందుగానే పెన్షన్ల పంపిణి

–ంరాష్ట్ర న్యాయ, మైనార్టీ సంక్షేమశాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్

నంద్యాల, డిసెంబరు 31, ప్రభాతవార్త ప్రతినిధిః

నూతనసంవత్సరంలోకి 2026 అడుగు పెడుతున్న తరుణంలో ప్రతి ఇంటా ఒక పండుగ వాతావరణం నెలకోనాలన్నదే ముఖ్యమంత్రి ఒక రోజు ముందుగానే పెన్షన్లు పంపిణి చేయడం జరిగిందని రాష్ట్ర న్యాయ, మైనార్టీ సంక్షేమశాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ పేర్కొన్నారు. రూ.1000లు ఉన్న పెన్షన్‌ను రూ.2 వేలకు, గత ప్రభుత్వంలో 2 వేల పెన్షన్‌ను రూ.3 వేలకు పెంచుతూ ఐదు సంవత్సరాలు గడిపిన వైయస్ జగన్ మోహన్‌రెడ్డి మాటతప్పారని టీడీపీ అధికారం చేపట్టిన వెంటనే ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు చెప్పిన మాట ప్రకారం రూ.3 వేల పెన్షన్ రూ.4 వేలకు పెంచి అధికారం చేపట్టిన మొదటి నెలలోనే పంపిణి చేయడం జరిగిందన్నారు. రాష్ట్రవ్యాప్తంగా పెన్షన్ల పంపిణి కార్యక్రమంలో భాగంగా బుధవారం నంద్యాల టౌన్ మరియు 40 వార్డుల్లో పెన్షన్లు పంపిణి చేయడం జరిగిందని తెలిపారు. నంద్యాలలోని అన్నివార్డుల్లో అన్నిగ్రామాల్లో ఈకార్యక్రమాన్ని తెలుగుదేశం పార్టీ నాయకులు దగ్గరుండి లబ్దిదారులకు పెన్షన్లు అందజేయడం చాల సంతోషంగా ఉందన్నారు. కార్యక్రమంలో నంద్యాల మున్సిపల్ కమిషనర్ శేషన్న, మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ డైరెక్టర్ మనియార్ ఖలీల్, 2వ వార్డు టీడీపీ నాయకులు మహాబూబ్ జిలాని, పుంగ జాకీర్, నబిరసూల్, కలామ్, ఖాజా, కొమ్మ శ్రీహరి, కరీం, జహింగీర్, మహాబూబ్ బాషా, ఫరూక్, క్లస్టర్ ఇంచార్జీ కామిని మల్లిఖార్జున, రాష్ట్రకార్యదర్శి జిల్లెల శ్రీరాములు, మాజీ కౌన్సిలర్ మిద్దె ఉశేని, అక్బర్ బాషా, 4వ వార్డు కౌన్సిలర్ తబ్రేజ్, జాకీర్, సచివాలయ సిబ్బంది, టీడీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

పాలనా సౌలభ్యం కోసమే మండల విభజన..!

: ఆదోని2 మండలం రెవిన్యూ కార్యాలయం ప్రారంభోత్సవం ఎమ్మార్వో శేషపాణి

ఆదోని క్రైమ్ డిసెంబర్ 31 ప్రభాతవార్త :

ప్రజలకు పాలనను మరింత చేరువ చేసే లక్ష్యంతో ఏర్పాటు చేసిన ఆదోని మండలం–2 నూతన రెవిన్యూ కార్యాలయాన్ని బుధవారం ఘనంగా ప్రారంభించారు. టీడీపీ రాష్ట్ర కార్యదర్శి ఉమాపతి నాయుడు, తహశీల్దార్ శేషఫణి ముఖ్య అతిథులుగా హాజరై కార్యాలయాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. పరిపాలన సౌలభ్యం కోసం, ప్రజలు దూర ప్రాంతాలకు వెళ్లే అవసరం లేకుండా ఆదోనిని రెండు మండలాలుగా విభజించినట్లు తెలిపారు. కూటమి ప్రభుత్వం మెరుగైన సేవలే లక్ష్యంగా పని చేస్తోందని, ఈ నూతన కార్యాలయం ద్వారా 16 గ్రామాల ప్రజలకు సత్వర సేవలు అందుతాయని పేర్కొన్నారు

స్పెషల్ కంట్రోల్ రూమ్ ప్రారంభం

: వివిధ శాఖల ఫిర్యాదుల పరిష్కారానికి ప్రత్యేక ఏర్పాటు

కర్నూలు, డిసెంబర్ 31, ప్రభాతవార్త :

ఆరోగ్యం, విద్య, సంక్షేమ వసతి గృహాలు, సమగ్ర శిశు అభివృద్ధి శాఖలకు సంబంధించిన ఫిర్యాదుల పరిష్కారానికి సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్ కార్యాలయం పక్కన ఏర్పాటు చేసిన స్పెషల్ కంట్రోల్ రూమ్ (కంప్లైంట్ సెల్) ను జిల్లా కలెక్టర్ డా. ఏ. సిరి ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, ఆయా శాఖలకు సంబంధించిన వినతులు, ఫిర్యాదులు, అమలులో ఉన్న పథకాలపై ప్రజల నుంచి సూచనలు స్వీకరించేందుకు 24 గంటల పాటు ఈ కంట్రోల్ రూమ్ అందుబాటులో ఉంటుందని తెలిపారు. ఆర్థికేతర సమస్యలను వెంటనే పరిష్కరించాలని, నిధులు అవసరమైన అంశాలపై ప్రభుత్వానికి నివేదికలు పంపించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఇప్పటి వరకు టోల్ ఫ్రీ నంబర్ 1800 425 4299 ద్వారా వచ్చిన 109 కాల్స్‌లో 99 సమస్యలకు పరిష్కారం అందించామని తెలిపారు. పీహెచ్సీల్లో వైద్యుల హాజరును వీడియో కాల్స్ ద్వారా పర్యవేక్షిస్తున్నట్లు, పత్రికల్లో ప్రచురితమైన వివిధ శాఖల అంశాలపై సంబంధిత అధికారుల ద్వారా చర్యలు తీసుకుని నివేదికలు సేకరిస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి వెంకటనారాయణమ్మ, సెట్కూరు సీఈఓ డా. కె. వేణుగోపాల్ తదితరులు పాల్గొన్నారు.

వైభవంగా కంబదహాల్ గ్రామ దేవర ఉత్సవాలు

: కోలాహలంగా వేడుకలు...

: గ్రామ దేవతలను దర్శించుకున్న పలువురు టిడిపి, వైసిపి నాయకులు..

పెద్దకడబూరు డిసెంబర్ 31 ప్రభాతవార్త

మండల పరిధిలో కంబదహాల్ గ్రామంలో వెలసిన మారెమ్మ దేవమ్మ గ్రామదేవతల దేవర ఉత్సవాలు గ్రామస్తులు వైభవంగా బుధవారం జరుపుకున్నారు తెల్లవారుజామునుండే కోలాల కోలాహలంగా వేడుకలు ప్రారంభమయ్యాయి యువత మహిళలు భారీ సంఖ్యలో దేవర వేడుకల్లో పాల్గొన్నారు తమ అభిమాన గ్రామదేవతలకు పూర్ణ కుంభాలతో ఊరేగింపుగా వచ్చి గ్రామస్తులు మొక్కలు తీర్చుకున్నారు దేవర ఉత్సవాల సందర్భంగా యువత చేపట్టిన సంస్క్ృతి కార్యక్రమాలు పలువురిని ఆకట్టుకున్నాయి వేడుకల సందర్భంగా గ్రామంలో ఇలాంటి అవాంఛనీయ సంఘటన జరగకుండా ఎస్సై నిరంజన్ రెడ్డి ఆధ్వర్యంలో పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశారు

మున్సిపల్ చట్టాలను గుర్తు చేస్తూ... సభను గాడిలో పెట్టిన ఎమ్మెల్సీ

ఆదోని డిసెంబర్ 31 ప్రభాతవార్త :

ఆదోని పట్టణ అభివృద్ధికి దిక్సూచిగా చూపించబడే మున్సిపల్ బడ్జెట్ సమావేశంలో మున్సిపల్ చట్టాలను కొంతమంది కౌన్సిల్ సభ్యులకు గుర్తు చేస్తూ సభను ఎమ్మెల్సీ బీటీ నాయుడు గాడిలో పెట్టారు. బుధవారం మున్సిపల్ చైర్ పర్సన్ సిహెచ్ లోకేశ్వరి అధ్యక్షతన ఆదోని మున్సిపల్ కౌన్సిల్ హాల్ లో బడ్జెట్ సమావేశంతో పాటు సాధారణ సమావేశం, టేబుల్ అజెండాలపై సమావేశాన్ని ఏర్పాటు చేశారు. బసాపురం ఎస్ఎస్ ట్యాంక్ మరమ్మత్తుల కోసం జనరల్ ఫండ్స్ నుండి డబ్బులు చెల్లించడంతో పట్టణంలో అభివృద్ధి పనులు జరగడం లేదని , రూ.60 లక్షలు పెట్టి కొన్న వాకిటాకీలు ఏమయ్యాయో కౌన్సిల్లో ఎన్నిసార్లు ప్రస్తావించినా అధికారులు పట్టించుకోవడం లేదని, బసాపురం ఎస్ఎస్ ట్యాంక్ కాకుండా చిన్న హరివాణం వద్ద కొత్త ఎస్ ఎస్ ట్యాంక్ నిర్మాణం చేపడితే విద్యుత్ మోటర్లు లేకుండానే నీటిని పంపిణీ చేసుకోవచ్చని ఎమ్మెల్సీ బిటి నాయుడు వీటిపై ప్రత్యేక చొరవ చూపాలని కౌన్సిలర్ బాలాజీ కోరారు. దీనికి స్పందించిన ఎమ్మెల్సీ మాట్లాడుతూ బసాపురం ఎస్ ఎస్ ట్యాంక్ లేదా మరో నూతన ఎస్ ఎస్ ట్యాంకు నిర్మాణానికి సంబంధించిన డిపిఆర్లు తయారుచేసి అందజేస్తే ఫైనాన్స్ మంత్రి, పురపాలక శాఖ మంత్రి, సీఎం చంద్రబాబు నాయుడు దృష్టికి తీసుకెళ్లి మార్చిలో జరగబోయే రాష్ట్ర బడ్జెట్ సమావేశాల్లో కచ్చితంగా నిధులు మంజూరుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. శానిటేషన్ వర్కర్ల విషయమై వైస్ చైర్మన్ నరసింహులు మున్సిపల్ కమిషనర్ మధ్య వాగ్వాదం జరిగింది. మున్సిపల్ చట్టాల ప్రకారం బడ్జెట్ సమావేశం అనంతరం సాధారణ సమావేశం నిర్వహించాలని పట్టణాభివృద్ధికి సంబంధించిన బడ్జెట్ సమావేశం కావడంతో, దృష్టిలో పెట్టుకొని సభ్యులందరూ అంశాలన్నింటిని చర్చించిన తర్వాత సాధారణ సమావేశం నిర్వహించుకుందామని చెప్పడంతో గందరగోళంగా ఉన్న కౌన్సిల్ సమావేశాన్ని ఎమ్మెల్సీ బిటి నాయుడు సభను గాడిలో పెట్టారు. పట్టణ అభివృద్ధికి ఎంతో కీలకమైన బడ్జెట్ సమావేశంలో అన్ని అంశాల గురించి ఎంత సమయమైనా పట్టిన చర్చిద్దామని ఎమ్మెల్సీ బీటీ నాయుడు చైర్ పర్సన్, అధికారులను కోరారు. అంతకుముందు బడ్జెట్ సమావేశాన్ని వాయిదా వేసిన చైర్ పర్సన్ లోకేశ్వరి తిరిగి మరల సాధారణ సమావేశం జరపాలని సభ్యులు కోరగా కొంతసేపు చర్చల అనంతరం సభను చైర్ పర్సన్ వాయిదా వేశారు. ఈ సమావేశంలో మున్సిపల్ కమిషనర్ కృష్ణ, అసిస్టెంట్ కమిషనర్ నాసిర్ హుస్సేన్, మున్సిపల్ ఇంజనీర్ సత్యనారాయణ, ఎంహెచ్ఓ సందీప్, అసిస్టెంట్ సిటీ ప్లానర్ శిరీష, టౌన్ ప్లానింగ్ ఆఫీసర్ బాల మద్దయ్య, డి ఈ రాజశేఖరరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

మహిళల ఆరోగ్యం కోసం.. సఖి సురక్ష కవచం..!

: మంత్రి ఎన్ఎండి ఫరూక్

నంద్యాల డిశంబర్ 31 ప్రభాతవార్త ప్రతినిధి :

నంద్యాల పట్టణంలోని ఎన్టీఆర్ షాదీ ఖానా వేదికగా ˘సఖి సురక్ష కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర న్యాయ మరియు మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రివర్యులు శ్రీ ఎన్ఎండి ఫరూక్ ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసి జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి ఫరూక్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారి ˘ఆరోగ్య ఆంధ్రప్రదేశ్˘ లక్ష్యంలో భాగంగా మెప్మా ఆధ్వర్యంలో మహిళల ఆరోగ్య పరిరక్షణే ధ్యేయంగా ఈ కార్యక్రమాన్ని రూపొందించినట్లు తెలిపారు. 35 ఏళ్లు పైబడిన స్వయం సహాయక సంఘాల మహిళలందరికీ ఉచిత ఆరోగ్య పరీక్షలు నిర్వహించి, వారికి అండగా నిలవడమే దీని ప్రధాన ఉద్దేశమని పేర్కొన్నారు. రక్తపోటు, మధుమేహం, థైరాయిడ్, కొలెస్ట్రాల్ మరియు గుండె జబ్బుల ముందుగా గుర్తించడం జరుగుతుందని రక్తహీనత, విటమిన్ మరియు ప్రోటీన్ లోపాలపై ప్రత్యేక దృష్టి సాధించడం జరుగుతుందన్నారు . రొమ్ము, గర్భాశయ మరియు నోటి క్యాన్సర్ ముందస్తు నిర్ధారణ పరీక్షలు నిర్వహించడం జరుగుతుందన్నారు ఒత్తిడి, ఆందోళన మరియు డిప్రెషన్ వంటి సమస్యలకు కౌన్సెలింగ్ ఇవ్వడం జరుగుతుందన్నారు. ఈ పథకం ద్వారా లబ్దిదారులకు ఆయుష్మాన్ భారత్ డిజిటల్ మిషన్ కింద ప్రత్యేక ఆరోగ్య కార్డులు, 5 లక్షల వరకు ఆరోగ్య బీమా కవరేజ్, ఏడాదికి 4 సార్లు టెలీ కన్సల్టేషన్ సేవలు మరియు అవసరమైనప్పుడు రెఫరల్ సౌకర్యం కల్పిస్తున్నట్లు మంత్రి ఫరూక్ వివరించారు. ఈ కార్యక్రమంలో నంద్యాల మున్సిపల్ కమిషనర్ శేషన్న, మెప్మా పిడి వెంకట దాసు, సీఎంఎం విజయభాస్కర్ రెడ్డి, స్థానిక ప్రజాప్రతినిధులు, మెప్మా అధికారులు, నేషనల్ అర్బన్ హెల్త్ మిషన్ ప్రతినిధులు మరియు పెద్ద సంఖ్యలో మహిళలు పాల్గొన్నారు.

జనవరి వేడుకలు ప్రశాంతంగా జరుపుకోవాలి: సిఐ

కోసిగి, డిసెంబరు 31, ప్రభాతవార్త :

జనవరి నూతన సంవత్సర వేడుకలు ప్రతి ఒక్కరు ప్రశాంతగా జరుపుకోవాలని, ఏలాంటి అల్లర్లకు పాల్పడరాదని సిఐ మంజునాథ్ అన్నారు. బుధవారం ఎస్ఐ రమేష్‌రెడ్డి ఆధ్వర్యంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులచే నూతన సంవత్సర వేడుకలకు సంబందించి అవగాహన ర్యాలీని నిర్వహించారు.. అనంతరం వాల్మీకి సర్కిల్ వరకు ర్యాలీగా వచ్చి మానవహారం నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐ మంజునాథ్ మాట్లాడుతూ బుధవారం అర్ధరాత్రి సంవత్సరం చివరిగా చేసుకునే వేడుకల్లో ఏలాంటి ఘర్షణలు, వేగంగా బైక్‌లపై వెళ్లరాదన్నారు..నూతన సంవత్సరంకు సంబందించి ప్లెక్సీలను, ఏ ఇతర ప్రకటనలు, ప్రచురించరాదన్నారు..బ్యానర్సు కట్టరాదని, ముగ్గురు కలిసి ఒకే మోటర్ సైకిల్‌పై వేగంగా ప్రయాణం చేయరాదని, సైలెన్సర్ల తొలగించి విపరీతమైన శబ్దాన్ని చేసుకుంటూ వెళ్లరాదని సూచించారు. మద్యం దుకాణాలు కూడా ప్రభుత్వం నిర్ణయించిన సమయ పాలన పాటించడం జరుగుతుందన్నారు.. కావున ఏలాంటి అవాంఛనీయ సంఘటనలకు పాల్పడరాదని, ఒకవేళ కేసులు నమోదు చేస్తే నూతన సంవత్సరం జైలులో జరుపుకోవాల్సి ఉంటుందన్నారు..ఇక డ్రంక్ అండ్ డ్రైవ్‌కు సంబందించిన మిషన్‌లను తీసుకొచ్చినట్లు ఆ రోజు రాత్రంతా తాగుబోతులపై తనఖీలు నిర్వహించి కేసులు రాస్తామన్నారు..డిజేలు పెట్టుకుని, వీధుల్లో డ్యాన్సులు వేస్తూ ప్రజలకు ఇబ్బందికరంగా మారకూడదన్నారు.. ఈ కార్యక్రమం ద్వారా రహదారి ప్రమాదాలను నివారించి ప్రజలు సురక్షితంగా బాధ్యతాయుతంగానూతన సంవత్సరపు వేడుకలు జరుపుకునేలా చేయడమే లక్ష్యంగా పెట్టుకున్నట్లు తెలిపారు.. ఈ ర్యాలీలో కళాశాల విద్యార్థినీ, విద్యార్థులతో పాటు లెక్చరర్లు, పోలీసు సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు..

నాడు చెత్త పన్నుతో చెత్త అంటిరే.. నేడు అదే చెత్త కోసం జనరల్ నిదులు ఎందుకు

నంద్యాల, డిశంబరు 31,ప్రభాతవార్త ప్రతినిధి :

మున్సుపాల్టి పరిదిలో చెత్త తొలగింపుకు ఇంటిర రూపాయ అప్పు అంటే నాడు చెత్త ప్రభుత్వం అంటిరే నేడే అదే చెత్తను ఎత్తిడానికి మున్సుపాల్టి నిదులు ఎలా ఖర్చు చేస్తారంటు వైసిపి కౌన్సిల్ సభ్యులు పట్టుపట్టారు. బుదవారము నంద్యాల మున్సుపాల్టి సాదారణ సర్వసభ్య సమావేషము చైర్మన్ మాబున్నీసా అద్యక్షతన ఉదయం11గంటలకు నిర్వహించారు. ఇందులో అజెండా ప్రకారము సభ కొనసాగుతుండగ మున్సుపాల్టి పరిదిలో ఉన్న చెత్త శుబ్రము చేయడానికి మినీ ట్రాక్లర్లు అవసరము దానికి కొనుగోలు సాదారణ నిదలు ఖర్చు చేయుటకు అనుమతి కోరగా వైసిపి కోఅప్షన్ సభ్యులు అభ్యంతరము చెప్పగా వైస్ చైర్మన్‌లు పాంషావలి, గంటిశెట్టి శ్రీదరు కలుగచేసుకుని నాడు వైసిపి ప్రభ్వు హయాంలో మున్సుపాల్టి పరిదిలో ఉన్న మురికి శుబ్రము చేయడానికి చెత్త పన్ను రూపములో నెలకు ఒక్క రూపాయ వసూలు చేద్దామంటే ఇదే తెలుగు దేశం సభ్యులు చెత్తకు పన్ను వసూలు చేయడముపై నాడు చెత్త ప్రభుత్వమనిద్వజము ఎత్తారు కదా మరి ఈ రోజు అదే చెత్తను శుబ్రము చేయడానికి సదారణ నిదుల నుండి డబ్బులు ఎలా ఖర్చు చేస్తారంటు దానిని అజెండా నుండి తొలగించాలని పట్టుపట్టారు. అలాగే మున్సుపాల్టి కాంట్రాక్టర్లకు లక్షలాది రూపాయులు అప్పులు చెల్లించాల్సి ఉండగా మరో కొత్త కాంట్రాక్టరుకు టెండరు ఎలా అప్పగిస్తారని ద్వజము ఎత్తారు,. దీనితో దానిని అజెండానుండి తొలగిస్తున్నట్లు చైర్మన్ మాబున్నీసా ప్రకటించారు.

రూ.250 కోట్లతో నియోజకవర్గ అభివృద్ధి : ఎమ్మెల్యే బుడ్డా

– సిద్దాపురం లిఫ్ట్ ఇరిగేషన్ పూర్తికి రూ.80 కోట్లు

– నియోజకవర్గంలో లింకు రోడ్ల అభివృద్ధికి రూ,.11 కోట్లు

వెలుగోడు,డిసెంబరు 31, ప్రభాతవార్త:



రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే శ్రీశైలం నియోజకవర్గంలో రూ.250 కోట్ల అభివృద్ధి పనులు చేపట్టడం జరిగిందని శాసన సభ్యులు బుడ్డా రాజశేఖర్‌రెడ్డి అన్నారు, బుధవారం మండల పరిధిలోని మోత్కూరు, తిమ్మనపల్లి గ్రామాలలో ఎన్టీఆర్ సామాజిక పించన్లను ఎమ్మెల్యే పంపిణి చేశారు. ఈ సంధర్భంగా ఆయన మాట్లాడుతు నియోజకవర్గంలోని అన్ని గ్రామాల లింకు రోడ్లను అభివృద్ధి చేయడానికి రూ.11 కోట్లు మంజూరు అయ్యాయని, అలాగే సిద్దాపురం లిఫ్ట్ ఇరిగేషన్ పనులు పూర్తి చేసి రైతులకు సాగునీరు అంధించేందుకు ప్రభుత్వం రూ.80 కోట్లు మంజూరు చేసిందని త్వరలో టెండర్లు పిలిచి పనులు ప్రారంభిస్తామన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న భూ సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుందన్నారు. డి.ఆర్.ఏ..కేంద్ర ప్రభుత్వం పథకంతో పాటు నియోజకవర్గంలోని అన్ని గ్రామాలకు మెరుగైన నాణ్యత అయిన విధ్యుత్‌ను అంధించడం జరుగుతుందన్నారు. ఎన్నికల సమయంలో కూటమి ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలలో భాగంగా సూపర్‌సిక్స్ పథకాలు సూపర్ హిట్ అయ్యాయని, అలాగే 5757 కానిస్టేబుల్, 15421 మెగా టీచర్ల నియామకం చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ శ్రీనువాసులుగౌడ్, మండల స్థాయి అధికారులు, నాయకులు అన్నారపు శశిరెడ్డి, ముల్లా అబ్దుల్ కలాం, ఎం.సుధాకర్‌రెడ్డి, వై.సుధాకర్‌రెడ్డి, రామనాయుడు, రఘుస్వామిరెడ్డి, ఖలీల్‌ఖాన్, భూపాల్‌చౌదరి, రమేష్‌రెడ్డి, కార్యకర్తలు పాల్గొన్నారు.

కూటమి 18 నెలల పాలనలో రూ. 50 వేల కోట్ల అభివృద్ధి

కర్నూలు హాస్పిటల్ డిసెంబర్ 31 ప్రభాతవార్త

రాష్ట్రంలో ఎన్.డి.ఎ. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఈ 18 నెలల కాలంలో రూ. 50 వేల కోట్ల మేరకు అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను అమలు చేసిందని కర్నూలు జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షురాలు గుడిశ క్రిష్ణమ్మ వెల్లడించారు. జిల్లా పార్టీ కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడుతూ, గత ప్రభుత్వ అరాచక పాలనను అంతం చేసిన ప్రజలు కూటమికి పట్టం గట్టారని పేర్కొన్నారు. ఈ కాలంలో సాధించిన ముఖ్య విజయాలను ఆమె వివరించారు. తల్లికి వందనం పథకం ద్వారా 67.27 లక్షల మంది విద్యార్థులకు రూ. 10,090 కోట్లు, అన్నదాత సుఖీభవ కింద 46 లక్షల మంది రైతులకు రూ. 6,310 కోట్లు పంపిణీ చేసినట్లు తెలిపారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, దీపం పథకం కింద 3 ఉచిత సిలిండర్లు, ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల కోసం రూ. 50,000 కోట్లకు పైగా వ్యయం చేశామని వివరించారు. మెగా డిఎస్సీ ద్వారా 15,941 ఉపాధ్యాయ పోస్టుల భర్తీకి శ్రీకారం చుట్టారని, పారిశ్రామికంగా లక్షల కోట్ల పెట్టుబడులు, ఉద్యోగాల కల్పనకు ఒప్పందాలు జరిగాయని పేర్కొన్నారు. ప్రతి ఇంటికి మంచినీటి కుళాయి కనెక్షన్లు, ఉచిత పట్టాల పంపిణీ వంటి అనేక పథకాలతో రాష్ట్రం అభివృద్ధి పథంలో పయనిస్తోందని ఆమె స్పష్టం చేశారు. ఈ సమావేశంలో పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఎంపిటిసి కుటుంబసభ్యులను ఓదార్చిన మాజీఎమ్మెల్యే శ్రీదేవి

వెల్దుర్తి,డిసెంబర్31,ప్రభాతవార్త :

వెల్దుర్తి మండలంలోని రత్నాపల్లి గ్రామ ఎంపిటిసి సభ్యురాలు లక్ష్మీదేవి గుండెపోటుతో మరణించిన విషయం తెలిసిందే. ఈ విషయం తెలుసుకున్న పత్తికొండ మాజీ ఎమ్మెల్యే కంగాటిశ్రీదేవి బుధవారం ఆమె రత్నాపల్లి గ్రామానికి చేరుకొని గ్రామ వైకాపా నాయకులు రమణారెడ్డితో కలిసి ఎంపిటిసి ఇంటికి వెళ్లారు. ఎంపిటిసి లక్ష్మీదేవి మృతదేహంపై పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఎంపిటిసి కుమారుడు మల్లికార్జునకు ఆమె ధైర్యం చెప్పారు. ఈమె మృతి పార్టీకి తీరనిలోటన్నారు. ఎంపిటిసి కుటుంబసభ్యులను మాజీ ఎమ్మెల్యే ఓదార్చారు. ఈ కార్యక్రమంలో వైకాపా వాణిజ్య విభాగం జిల్లా సెక్రటరీ రత్నాపల్లి రమణారెడ్డి, భాస్కర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

2025 లో కూటమి ప్రభుత్వ అద్భుత విజయాలు

– సూపర్ సిక్స్ పథకాలు సూపర్‌హిట్ : ఎమ్మేలే్య గిత్తా

నందికొట్కూరు,డిసెంబరు 31,ప్రభాతవార్త:

కూటమి ప్రభుత్వం 2025లో అద్భుతమైన విజయాలు సాధించి, సూపర్ సిక్స్ పథకాలను సూపర్ హిట్ చేసిందని నియోజకవర్గం ఎమ్మేలే్య గిత్తా జయసూర్య అన్నారు. బుధవారం స్తానిక మండల పరిషత్ భవనంలో జరిగిన విలేకర్ల సమావేశంలో ఎమ్మేలే్య మాట్లాడుతు నందికొట్కూరు నియోజకవర్గంలో ఎన్నడు లేనంతగా అభివృద్ధి కార్యక్రమాలు చేశామని, ఎంతో కాలంగా మిదుతూరు మండల ప్రజలు ఎదురు చూస్తున్న ఎత్తిపోతల పథకం త్వరలోనే పనులు చేపట్టడం జరుగుతుందని, పగిడ్యాల రోడ్డు పనులు ప్రారంభమయ్యాయని, అలాగే బన్నూరు నుండి పోతిరెడ్డిపాడు వరకు రోడ్డు, త్వరలోనే రూ.18 కోట్లతో సిసి రోడ్ల నిర్మాణానికి టెండర్లు, పట్టణంలో కె.జి.రోడ్డు డివైడర్లను ఏర్పాటు చేస్తామని ఆయన తెలిపారు. ఎన్నికలలో ఇచ్చిన హామీలు తల్లికి వందనం, స్త్రీ శక్తి, నేతన్నలకు ఉచిత విధ్యుత్, దీపం పథకం, అన్నదాత సుఖీభవ, ఎన్టీఆర్ భరోసా, గీతా కార్మికులకు మద్యం షాపులలో 10శాతం కేటాయింపు వంటి హామీలను అమలు చేసిన ఘనత కూటమి ప్రభుత్వానిదేనని ఎమ్మేలే్య తెలిపారు. ఈ సమావేశంలో మార్కెట్‌యార్డు చైర్మన్ వీరం ప్రసాద్‌రెడ్డి, టిడిపి నాయకులు జి.మోహన్‌రెడ్డి, గిరీష్‌రెడ్డి, వేణ